Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:40 Issue No.40 | మంగళవారం Tuesday | జూన్ 17, 2025 17 June 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




లోపలి పేజీలో తల్లికి వందనంతో ప్రతి ఇంటా సంతోషం




## 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ:దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న జనగణనపై కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి జనగణనతో పాటే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది.మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటలకల్లా జన గణన పూర్తి కానుంది.

అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది. జన గణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగు తుంది.

మిగతా 2లో

# అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం





**5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ**

**నాకు నచ్చిన నగరం విశాఖ... ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు**

**యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి**

**విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం**

**విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి**

**-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి అనంతరం అధికారులు,**

**ప్రజాప్రతినిధులతో సమీక్ష**

ప్రజాభూమిప్రతినిధి,విశాఖటప్నం :-

ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నాకు నచ్చిన నగరం విశాఖ'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయ మనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు



సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు. డిక్లరేషన్ ప్రకటిస్తాం'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం. గిన్నిస్ రికార్డు సాధిస్తాం11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా.




మిగతా 2లో



## మీరు మాపై అణుబాంబు వేస్తే పాక్ మీపై న్యూక్లియర్ దాడి చేస్తుంది..

### ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరికలు

న్యూఢిల్లీ:ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయితే ఇలాంటి సమయంలోనే ఇరాన్‌కు చెందిన ఒక ఉన్నత స్థాయి జనరల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ మాజీ చీఫ్, ఎక్స్‌పెడియన్సీ డిసర్న్‌మెంట్ కౌన్సిల్ కార్యదర్శి అయిన జనరల్ మొహ్సేన్ రెజాయీ.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు ఆయుధాలను ప్రయోగిస్తే పాకిస్థాన్ ప్రతిదాడులకు పాల్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ తరపున పాక్ ఇజ్రాయెల్‌పై అణు దాడి చేస్తుందని వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుండగా.. పాక్ స్పందించింది.ఇరాన్ ప్రభుత్వ అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహ్సేన్ రెజాయీ సంచలన కామెంట్లు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుదాడి చేస్తే.. ఇస్లామాబాద్ కూడా టెల్‌అవీవ్‌పై అణుబాంబును ప్రయోగిస్తుందని అన్నారు. ఇందుకు సంబంధించి పాక్ నుంచి తమకు హామీ లభించిందని చెప్పారు. అంతేకాకుండా తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ సహా ఇతర దేశాల తో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని కూడా అన్నారు. అయితే ఆయా దేశాలు మాత్రం ఇరాన్ యూనిఫాం వేసుకోవడానికి సిద్ధంగా లేవని పేర్కొన్నారు.

మిగతా 2లో


## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



నికోసియా (సైప్రస్):భారత్, సైప్రస్‌కు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ అన్నారు. ఆ దేశంలో పర్యటిస్తున్న ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై శుభాకాంక్షలు తెలిపారు. సైప్రస్ నాయక త్వంలో ఈయూతో మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్, యూరోపియన్ యూనియన్ మద్దతు సాధిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. సైప్రస్ అధ్యక్షుడిని భారత్ పర్యటనకు ఆహ్వానిస్తున్నట్లు మోదీ చెప్పారు. వీలైనంత త్వరగా భారత్‌కు రావాలని కోరుకుంటున్నామని అన్నారు. సైప్రస్ నాయకత్వంలో భారత్, మధ్యప్రాచ్యం, ఈయూ మధ్య వ్యాపార సంబంధాలు మెరుగుపడతాయని భారత్ ఆశిస్తోందని పేర్కొన్నారు. ఇది యుద్ధాల కాలం కాదు, చర్చలతోనే పరిష్కారాలు లభిస్తాయమని ఉద్ఘాటించారు.

గౌరవంగా భావిస్తున్నా!

సైప్రస్, భారత్ రెండు కూడా యుద్ధాన్ని కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. దేశాల మధ్య సుహృద్భావ చర్చలు జరిగినప్పుడే శాంతి వికసిస్తుందని మోదీ అన్నారు. సైప్రస్ అత్యున్నత పురస్కారం తనకు ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.



మిగతా 2లో



## మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాకు ఈడీ సమన్లు

న్యూఢిల్లీ:కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీకి సంబంధించిన కేసులో రాబర్ట్ వాద్రా వాగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈ సమన్లు జారీ చేసినట్లు సోమవారం అధికారిక వర్గాలు తెలిపాయి.

సంజయ్ భండారీ అక్రమ నగదు చలామణి (మనీ లాండరింగ్) కేసులో తన వాంగ్మూ లాన్ని రికార్డ్ చేయడానికి జూన్ 17న ఈడీ ముందు రాబర్ట్ వాద్రా హాజరు కావాలని కోరినట్లు సదరు అధికారిక వర్గాలు తెలిపాయి.వాస్తవానికి జూన్ 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్ 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, ప్రోటోకాల్ ప్రకారం కొవిడ్ టెస్ట్ చేయించుకున్నానని చెప్పి, గైర్హాజరు అయ్యారు.అయితే వాద్రాకు ఈడీ సమన్లు తప్పించుకునే ఉద్దేశం లేదని, ఈ నెల చివర్లో తన విదేశీ ప్రయాణానికి ముందుగానీ లేదా తరువాత ఎప్పుడైనా కానీ ఈడీ ముందు హాజరు కావడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది అప్పట్లో చెప్పారు.అయితే ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (పీఎంఎల్ఏ) కింద తన వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికి, తరువాత ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేయడానికి రాబర్ట్ వాద్రాకు ఈడీ తాజా సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

## జగన్ రెంటపాళ్ల పర్యటనపైన పోలీసుల ఆంక్షలు


- ఆయన కాలు బయటపెడితే టీడీపీలో వణుకు
- ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే చంద్రబాబు, లోకేష్ లకి భయం
- అలజడి సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్పించే కుట్రలు
- గుంటూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు



2

## అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం వైజాగ్ లో నిర్వహించడం గర్వకారణం

- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- కూటమి నేతలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు



## వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ

మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి

నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి...

వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు.



మిగతా 2లో

ప్రజాభూమి

## 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వెల్లడించే పోర్టల్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటు కూడా ఉంది. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. జనాభా లెక్కల సన్నాహాలను సమీక్షించేందుకు జూన్ 15న ఢిల్లీలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సమావేశం జరిగింది. అందులో కేంద్ర హోం కార్యదర్శి, రిజిస్ట్రార్ జనరల్, భారత్ జనాభా లెక్కల కమిషన్(ఆర్ జీ, సీసీఐ), ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జూన్ 16న జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల అవుతుందని ఆ సమావేశంలో అప్పుడే చెప్పారు. ఇప్పుడు నోటిఫికేషన్ విడుదలైంది.

# సంపాదకీయం

## ట్రంప్ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక నిర్బంధం!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కఠిన వలస విధానాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న వ్యతిరేక నిరసనలు, హింసాత్మక ఘటనల నేపథ్యంలో వెనక్కి తగ్గడానికి నిరాకరించారు. అమెరికా గడ్డపై అక్రమంగా ప్రవేశించిన వారిని దేశ బహిష్కరణ చేయాలని ఆయన మరింత పట్టుదలతో నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షుడు ట్రంప్, ఫెడరల్ ఇమిగ్రేషన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. డెమొక్రాట్ల ఆధ్వర్యంలోని నగరాలలో విస్తృతంగా దేశ బహిష్కరణ చర్యలు చేపట్టాలని, అమెరికా చరిత్రలోనే "అతిపెద్ద సామూహిక నిర్బంధ ప్రోగ్రాం"ను ప్రారంభించాలని ఆదేశించారు. ముఖ్యంగా న్యూయార్క్, చికాగో, లాస్ ఏంజిలెస్ వంటి ప్రధాన నగరాలలో అక్రమ వలసదారులపై ICE (ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్) దాడులు జరపాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం గురించి వైట్ హౌస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ మీడియాకు వివరణ ఇచ్చారు. ఈ సామూహిక నిర్బంధ కార్యక్రమంలో రోజుకు కనీసం 3,000 మంది వలసదారులను అరెస్ట్ చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. ఇది ట్రంప్ రెండో పదవీకాలం ప్రారంభ దశలో రోజుకు 650 అరెస్టులతో పోలిస్తే అనేక రెట్లు ఎక్కువ.

అయితే కొన్ని వర్గాల వారికి ఈ ఆదేశాల నుంచి మినహాయింపు లభించింది. వ్యవసాయ భూములు, హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేస్తున్న వారిని మాత్రం అరెస్టు చేయరాదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశ్రమలపై ఆర్థిక ప్రభావం పడకూడదన్న ఆందోళనల కారణంగా ఈ మినహాయింపు ఇచ్చారు. ట్రంప్ వలస విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శాంతియుత నిరసన ప్రదర్శనలు మరింత ఉద్ధృతంగా మారాయి. వాషింగ్టన్ డీసీలో జరిగిన అమెరికన్ ఆర్మీ 250వ వార్షికోత్సవ పరేడ్ సందర్భంలో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఒరెగాన్‌లోని పోర్ట్‌ల్యాండ్, లాస్ ఏంజిలెస్‌లలో నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ఉపయోగించారు. ఇదే సమయంలో, ట్రంప్ కెనడాలో నిర్వహిస్తున్న గ్రూప్ ఆఫ్ 7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం జరిగింది.

లాస్ ఏంజిలెస్‌లో శాంతియుత నిరసనల కోసం నేషనల్ గార్డ్ దళాలను ఏర్పాటు చేసినందుకు తనకే క్రెడిట్ అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తాజా ఆదేశాలతో అమెరికాలో వలసదారుల భవిష్యత్తు మరోమారు ప్రశ్నార్థకంగా మారింది. ఇది దేశీయ రాజకీయాల్లోనే కాకుండా, అంతర్జాతీయంగా కూడా తీవ్ర దుమారం రేపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగ రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజులపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం..తప్పకుండా సాధిస్తాం. విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి'9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.వారసత్వ సంపద యోగాప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తాం. కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి...స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే స్వచ్ఛమైన పలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కుపోతాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మీరు మాపై అణుబాంబు వేస్తే పాక్ మీపై న్యూక్లియర్ దాడి చేస్తుంది..

మొదటిపేజీ తరువాయి

వీటిల్లో ఒక్క దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే.. రాత్రికి రాత్రే ప్రాంతీయ బలగాలు మారిపోతాయని వివరించారు.ముఖ్యంగా ఇస్లామిక్ ప్రపంచం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య క్షిపణి దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే జనరల్ రెజాయీ చేసిన ఈ కామెంట్లపై తాజాగా పాకిస్థాన్ స్పందించింది. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. ఇజ్రాయెల్‌పై అణు దాడి చేస్తామని ఇస్లామాబాద్.. ఇరాన్‌కు ఎటువంటి హామీ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో పాకిస్థాన్ ఇరాన్‌కు మద్దతు ఇస్తుందని, ముస్లిం ఐక్యతకు పిలుపునిస్తుందని పునరుద్ఘాటించారు. టెహ్రాన్‌పై దాడి తర్వాత పాకిస్థాన్.. ఇరాన్ వెంట నిలబెడతుందని బహిరంగంగానే ప్రకటన చేసింది. యూదు దేశమైన ఇజ్రాయెల్ వ్యతిరేకంగా ముస్లిం ఐక్యతకు పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్, పాకిస్థాన్ రెండూ అణు ఆయుధాలు కలిగిన దేశాలు కావడంతో.. ఇలాంటి కామెంట్లు వినిపిస్తుండగా అంతర్జాతీయ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న అస్థిరతకు.. ఈ అణు బెదిరింపు బెదిరింపు వ్యాఖ్యలు మరింత అలజడి రేపుతున్నాయి. ఇలాంటి సమయంలోనే పరిస్థితిని చక్కదిద్దాలని, శాంతియుత పరిష్కారం కోసం ఇరు దేశాలు కృషి చేయాలని అంతర్జాతీయ సమాజం పిలుపునిస్తోంది.

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం తొలగిపోవాలని భారత్, సైప్రస్‌లు ఆకాంక్షిస్తున్నాయని వెల్లడించారు.మరోవైపు, భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని మోదీ అన్నారు. గత 11 సంవత్సరాలలో భారత్‌లో వేగవంతమైన ఆర్థిక పరివర్తన వచ్చినట్టు చెప్పారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో సైప్రస్ మద్దతుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. సైప్రస్ కంపెనీలకు భారత్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సైప్రస్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌తో జరిగిన సమావేశంలో మోదీ వ్యాఖ్యానించారు.అంతకుముందు, నికోసియాలోని అధ్యక్ష భవనంలోకి సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. సైప్రస్ దళాలు రెండు దేశాల జెండాలను ప్రదర్శించాయి. ప్రధాని మోదీకి గౌరవ వందనం చేశాయి. సైప్రస్ అధ్యక్ష భవనంలో రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై మోదీ, నికోస్ చర్చించారు. అనంతరం సైప్రస్‌లో అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్-3ని మోదీకి నికోస్ ప్రదానం చేశారు.

## మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాకు ఈడీ సమన్లు

మొదటిపేజీ తరువాయి

రాబర్ట్ వాద్రాను ఈడీ 3 మనీ లాండరింగ్ కేసుల్లో విచారణ చేస్తోంది.

మొదటిది : హరియాణాలో 2008లో జరిగిన ఓ భూ ఒప్పందంలో అక్రమాలు జరిగాయంటూ మనీలాండరింగ్ కేసు నమోదు అయ్యింది. ఈ కేసు విషయంగా ఈడీ రాబర్ట్ వాద్రాను 3 రోజులపాటు ప్రశ్నించింది.

రెండోది : రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన ఓ భూ ఒప్పందంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ మనీలాండరింగ్ కేసులోనూ రాబర్ట్ వాద్రాపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

ముడోది : 2016లో దిల్లీలో ఉన్న సంజయ్ భండారీ (63)పై ఆదాయపు పన్ను శాఖ రైడింగ్ చేసింది. ఇది జరిగిన వెంటనే అతను లండన్ పారిపోయాడు. అతనిని తిరిగి భారత్‌కు తీసుకు వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరుకూ ఈ నెల ప్రారంభంలో బ్రిటన్ సుప్రీంకోర్ట్‌లో భారత్ ప్రభుత్వం అప్పీల్ చేసింది. అయితే దానిని యూకే కోర్ట్ తిరస్కరించింది. దీనితో భండారీని మన దేశానికి తీసుకువచ్చే అవకాశాలు దాదాపుగా లేకుండా పోయాయి.2009లో లండన్‌లోని 12, బ్రయాన్‌స్టన్ స్క్వేర్ ఇండిని భండారీ కొనుగోలు చేశాడు. అయితే దానిని రెనోవేషన్ చేయమని ఆదేశిస్తూ రాబర్ట్ వాద్రా నిధులు అందించినట్లు ఈడీ 2023లో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. అయితే తనకు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ లండన్‌లో ఎలాంటి ఆస్తులు లేవని రాబర్ట్ వాద్రా అంటున్నారు. తనపై 'రాజకీయ కక్ష'లతోనే ఇలా ఈడీ కేసులు పెట్టి 'వెంటాడి, వేధిస్తున్నారు' అని అన్నారు.

## వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెంటపాళ్ల పర్యటనపైన పోలీసుల ఆంక్షలు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: కూటమి ప్రభుత్వంలో పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామ ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఈ నెల 18న వైయస్ జగన్ పరామర్శించనున్నట్లు మాజీ మంత్రి, గుంటూరుజిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు వెల్లడించారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ రెంటపాళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా వైయస్ జగన్ ఆవిష్కరిస్తారని తెలిపారు. వైయస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. శాంతిభద్రతల పేరుతో పోలీసుల ద్వారా వైయస్ జగన్ రాకపై ఆంక్షలు విధించేం దుకు సిద్దమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.. .సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకి వైయస్ జగన్ వెళ్తున్న నేపథ్యంలో పోలీసులు స్థానిక వైయస్సార్సీపీ నాయకులను పిలిపించి చిత్రవిచిత్రమైన ఆంక్షలు విధిస్తున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ ఎటువంటి బహిరంగ సభలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రెంటపాళ్ళకు వెళ్ళడం లేదు. చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్నా కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది. అసలు వైయస్ జగన్ ఇంటి గడప దాటి బయట కాలు పెడితేనే చంద్రబాబు, లోకేష్‌కి నిద్ర పట్టడం లేదు. పొగాకు రైతులను పరామర్శించడానికి పొదిలి వెళితే అలజడి సృష్టించడానికి కొంతమంది మహిళలను మోహరించి నల్ల బెలూన్లతో నిరసనకి దిగారు. మా కార్యకర్తలు, అమాయక రైతుల మీద టీడీపీ గూండాలతో దాడులు చేయించారు. తిరిగి మా నాయకులపైనే అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు. - వైయస్ జగన్ పర్యటనను అడ్డుకుంటే సహించంఇటీవలే వ్యాపారి గుత్తా లక్ష్మీనారాయణ పోలీసుల వేధింపులు భరించలేక విషం తాగి ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్నారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక మా నాయకులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే వారికి భరోసా ఇచ్చేందుకు వైయస్ జగన్ వెళ్తున్నారు. ఆయన వెళ్లి పరామర్శిస్తే పోలీసుల దుశ్చర్యలు ప్రపంచానికి తెలిసిపోతాయనే భయంతో వైయస్ జగన్ పర్యటనలపై ఆంక్షలు విధించి అడ్డుకోవాలని చూస్తున్నారు. ఈ దేశంలో ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ ఉంది. దాన్ని కాలరాసేందుకు ప్రయత్నించడం అప్రజాస్వామికం. చంద్రబాబు, లోకేష్ ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి. వైయస్ జగన్ పర్యటలను అడ్డుకోవాలని చూడటం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా. అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారు పొదిలిలో వైయస్ జగన్ వెంట రైతులు, మా పార్టీ కార్యకర్తలు వేలాది మందితో ర్యాలీగా వెళ్తుంటే పోలీసులు నిరసనకు ఎలా పర్మిషన్ ఇచ్చారు? వైయస్ జగన్ పర్యటనల్లో ఏరోజూ శాంతి భద్రతల సమస్య రాలేదు. మా నాయకుడి ర్యాలీ మీద కోడిగుడ్లు, రాళ్లు, చెప్పులు విసిరి ఎలాగైనా శాంతి భద్రతల సమస్య సృష్టించి ఆయన పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు. మిర్చి రైతులను పరామర్శించడానికి గుంటూరు మిర్చి యార్డుకి వెళ్లినప్పుడు, సత్యసాయి జిల్లా రామగిరి పర్యటనకు వెళ్లినప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి కనీస భద్రత కూడా కల్పించకుండా ఇబ్బంది పెట్టాలని చూశారు. ఇంకా చూస్తూనే ఉన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెళ్తున్న ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడానికి భావోద్వేగాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. భద్రత కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

## అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం వైజాగ్ లో నిర్వహించడం గర్వకారణం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ నగరంలో జరగటం చాలా గర్వకారణంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లను వైజాగ్ లో సీఎం చంద్రబాబుతో కలసి మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమ నిర్వహణను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, దానిలో భాగంగా అధికారులకు, తమకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తొలుత విశాఖలోని ఓ ప్రయివేట్ హోటల్ లో పార్లమెంట్ ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు, కూటమి పార్టీ నేతలతో చంద్రబాబు నిర్వహించిన కీలక సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని అధికారులు సమన్వయం చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారని తెలిపారు. ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం బ్రహ్మాండంగా విజయవంతం చేయా ల్సిన బాధ్యత అందరిదని, మోదీ హాజరయ్యే కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ఎన్ హెచ్ ఫంక్షన్ హాల్ (ఊర్వశి) ముఖ్య కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్ యాదవ్, ఆర్ఐ పల్లా మహేష్ యాదవ్ హాజరయ్యారు.. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశాఖ పశ్చిమ నియోజకవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు కిలాడి అప్పలరాజు యాదవ్ సభ అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా విశాఖ జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కి విశాఖ పశ్చిమ నియోజకవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం తరపున సంతాపదినం తెలుపుతూ నివాళులు అర్పించారు. మాజీ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కార్మిక నాయకులు మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు.. యాదవ్ సామాజిక వర్గం కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు...గౌరవ సలహాదారులు నమ్మి అప్పలరాజు యాదవ్ మాట్లాడుతూ పల్లా సింహాచలం యాదవ్ సామజి క వర్గం కోసం కృషి చేసేవారని మన మధ్యన లేకపోవడం తీరని లోటు అని తెలిపారు... ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నమ్మి అప్పలరాజు యాదవ్ గౌరవ సలహాదారులు సీరం రవి ( ఎన్ హెచ్ ఫంక్షన్ హాల్ అధినేత) ,కడియం అశోక రత్నం, సర్వసిద్ధి సాయి శ్రీధర్, వెంగళరాజు, అధ్యక్షులు నంబర సంతోష్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ యాదవ్, కోశాధికారి ఇసరపు చంద్రశేఖర్,మీడియా అడ్వైజర్ నక్కన అజయ్ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి సాయి లత, తిరునాద్యాదవ్,గుణశేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారము!

.ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




సంక్షేమానికి తనవంతు కృషి చేస్తా.జాతీయ జర్నలిస్టులు సంఘం కార్యదర్శి గంట్లకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆంధరి సహకారంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి అవకాశం కలుగుతుందని జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, సింహాచలం దేవస్థానం పూర్వ ట్రస్ట్ బోర్డు కార్యవర్గ సభ్యులు, వైజాగ్ జర్నలిస్టు ఫోరం పూర్వ అధ్యక్షులు అయినటువంటి,గంట్ల శ్రీనుబాబు అభిప్రాయపడ్డారు. ఆదివారం మురళి నగర్ లో వైశాకిస్పోర్ట్స్ కళావేదికలోమాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ కిల్లి ప్రకాశరావు... అతని సతీమణి సుశీల దంపతులకు నిర్వహించిన షష్టిపూర్తి కార్యక్రమంలో గంట్ల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని,ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ముందుకు సాగాలని శ్రీనుబాబు పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అలాగే తన పరిధి మేరకు సహాయం అందిస్తానని చెప్పారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వహకులు, సీనియర్ పాత్రికేయులు ఆర్.నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ. మాధవదార జర్నలిస్టులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శప్రాయు లుగా నిలిచారన్నారు. సీనియర్ జర్నలిస్టు ప్రకాష్ రావు.. సుశీల దంపతులకు జరిగిన ఈ షష్టిపూర్తి కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ పేడాడ రమణకుమారి, 50వ. వార్డ్ టిడిపి నాయకులు సనపల వరప్రసాద్, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ కంచరాన సూర్యనారాయణ, 51వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల కీర్తి, జీవీఎంసీ పూర్వ స్పోర్ట్ డైరెక్టర్ పొన్నాడ అప్పారావు మాస్టర్, సీనియర్ పాత్రికేయులు పాత్రుడు, ఎన్.ఎన్.ఆర్, డాక్టర్ నేమాల హేంసుందర్, రావులపల్లి రామచంద్రరావు, పూజారి సత్యనారాయణ, స్పోర్ట్స్ పాత్రికేయులు భాస్కర్, చిన్నపత్రిక అధ్యక్షులు జగన్మోహన్, సిహెచ్ సత్యపాల్, చంద్రమోహన్, కింతాడ మదన్మోహన్, అధిక సంఖ్యలో జర్నలిస్టులు ప్రకాశరావు అభిమానులు, పాల్గొని ప్రకాష్ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు.

## శక్తి యాప్ ను ప్రతి మహిళ డౌన్ లోడ్ చేసుకోవాలి అర్బన్ సీఐ చాంద్ బాషా



ప్రజాభూమి, పులివెందుల

ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిల కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ ను ప్రతి మహిళ సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని అర్బన్ సీఐ చాంద్ భాష మహిళలకు సూచించారు. సోమ వారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాల మేరకు సీఐ చాంద్ భాష మహిళా పోలీసులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలోని మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించి మహిళ ల మొబైల్స్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన మహిళలకు వివరించారు. మహిళలు ఆపద సమయంలో మొబైల్ లోని శక్తి యాప్ లో ఉన్న ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుందని, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆపదలో ఉన్న మహిళలను రక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న టిడిపి లీడర్లను పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజాభూమి, అనంతపురము

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం నగరంలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బోయ శంకర్, టిడిపి సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మి ప్రసాద్ లను అనంతపురం నియోజకవర్గ దగ్గుపాటి ప్రసాద్ సోమవారం పరామర్శించారు. టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## మాదక ద్రవ్యాల మహమ్మారిపై మూకుమ్మడి దాడి!- అన్ని విద్యాసంస్థల్లోనూ ఈగల్ క్లబ్స్ ఉండాల్సిందే

- క్యాంపస్ అంబాసిడర్లనూ నియమించాలి
- పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి చేయీచేయీ కలుపుదాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారం దిశగా అడుగులేస్తూ మూకుమ్మడి దాడితో మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు చేయీచేయీ కలుపుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు ఈగల్ (%జుశ్రీఱవ ాాత్‌అ ఋతీఎశీఅఎం +తీశీబజూ టశీతీ ాఋఉ జుఅటశీతీఎవఎవత్%) క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని ఆదేశించారు. వీటి సభ్యులకు వర్క్‌షాప్స్ నిర్వహించి.. డ్రగ్స్ అంటే ఏమిటి? డ్రగ్స్ ఉపయోగిస్తున్న వారిని గుర్తించడం ఎలా? సున్నితంగా సమస్యను ఎలా పరిష్కరించాలి? తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. హాట్‌స్పాట్స్‌ను గుర్తించి.. ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలు వ్యక్తుల జీవితాలను, కుటుంబాలను ఎలా నాశనం చేస్తాయనే విషయాలను క్షుణ్నంగా వివరించాలన్నారు. అదేవిధంగా పోస్టల్, కొరియర్ సంస్థల సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జనజాగృతికి అవసరమైన లఘు చిత్రాలు, కరపత్రాలు వంటివాటిని రూపొందించాలని ఆదేశించారు. యోగాంధ్ర మాసోత్సవాలు ముగిసిన అనంతరం నెల




రోజుల పాటు విస్తృత స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటానికి కా ం ్ య ( క ్ వ ా ల ు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖలు, ఎన్జీవోలు, డీఎల్ఎస్ఏ నిపుణులు తదితరుల భాగస్వామ్యంతో పెద్దఎత్తున ర్యాలీలు, వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

లిజిల్లాలో మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్, ఈగల్ బృందాలు తీసుకుంటున్న చర్యలను డీసీపీ కేజీవీ సరిత వివరించారు. యాంటీ నార్కోటిక్స్ స్క్వాడ్స్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలను తెలియజేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 73 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేశామని, 175 మందిని అరెస్టు చేసినట్లు వివరించారు. 1,054 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు వివరించారు. మూలాలను ఛేదించే విషయంపై ప్రత్యేక ఆపరేషన్స్ చేపడుతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి డ్రగ్స్ వద్దు .. స్కిల్స్ ముద్దు, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972 ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాద్రేవు కామరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, డీ అడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. స్వరాజ్య లక్ష్మి, ఈగల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో అర్జీల పరిష్కారం ఉండాలి...

పునరావృతం కాకుండా సమస్య పరిష్కరించాలి..

జిల్లాలో 157 అర్జీల నమోదు..జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నాణ్యతతో అర్జీలకు పరిష్కారం చూపాలని, పునరావృతం కాకుండా సమస్యను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారుప్రతీ సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది నుండి సమాచారం సేకరించి పరిష్కారం చూపాలన్నారు. ఆర్జీలు ఏ స్థాయిలోను పునరావృతం కాకూడదని, సమస్య పరిష్కారంతో అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ నిర్ధేశించిన లక్ష్యాన్ని నేరవేర్చాలని అన్నారు. ప్రతి ఆర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ఆర్జీలను ఆడిటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో వచ్చే ఆర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలని, ప్రతి సమస్యను శ్రద్ధగా విని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



రెవెన్యూ శాఖకు సంబంధించి 45, పోలీస్ శాఖకు 19, ఎంఎయుడి 17, విద్య 16, ఏపిఎస్‌డబ్ల్యు ఆర్ఇఐఎస్ 10, డిఆర్‌డిఏ 9, పౌరసరఫరాలు 4, ఏపిసిపిడిసిఎల్ 3, హెల్త్ 3, పంచాయతీరాజ్ 3, ఆర్అండ్‌బి 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, కళాశాల విద్య 2, విభిన్నప్రతిభావంతులు 2, గ్రామ వార్డు సచివాలయం 2, ఇంటర్మీడియట్ 2, మార్కెటింగ్ 2, గనులు మరియు భూగర్భ 2, రిజిస్ట్రేషన్ 2, నైపుణ్య అభివృద్ధి 2, సర్వే 2, వ్యవసాయం, బ్యాంకు రిలేటెడ్, కో%-%ఆపరేటివ్, మెప్మాకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 157 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 42 అర్జీలను స్వయంగాను 115 అర్జీలను ఆన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మనమిత్ర-వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, ఇతర సేవల కోసం మనమిత్ర-వాట్సాప్ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కోరారు.

సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుకు సంబంధించిన అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు.అన్ని ప్రభుత్వ సేవలను అరచేతిలోనే పొందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర-వాట్సాప్ సేవలను పరిశ్రమల రంగానికి సైతం




విస్తరించారన్నారు. పరిశ్రమలకు సంబంధించిన సేవలను పొందేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని, 13 రకాల సేవలను మనమిత్ర-వాట్సాప్ ద్వారా పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.సముద్ర నాచు పెంపకానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మత్స్యకార మహిళలను సమకూర్చాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామికవేత్త కనకదుర్గ కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా వ్యర్థ కాటన్ దుస్తులతో పర్యావరణహిత సంచులు, పరీక్ష ప్యాడ్లు, సెల్‌ఫోన్ స్టాండ్లు తదితర వస్తువులను తయారు చేస్తున్నామని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఆమె కలెక్టర్ను కోరగా, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారికి ఆయన సూచించారు. పోతేపల్లి జ్యువెలరీ పార్కులో తాగునీటి వసతి, అదేవిధంగా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ను కోరగా, పైప్ లైన్ ఏర్పాటు చేసి తక్షణమే నీటి వసతి కల్పనకు కృషి చేయాలని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా డ్రైనేజీ సౌకర్యానికి సంబంధించి స్థలాన్వేషణ కోసం రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో ఉమ్మడి తనిఖీ చేపట్టాలని మచిలీపట్నం ఆర్డీఓకు సూచించారు. గుడివాడలోని ఆటోనగర్ లో చెల్లింపు పద్ధతిలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్వేషణ చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, డిపిఓ జె అరుణ, మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి గోపాలకృష్ణ తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు

ప్రజాభూమి గండేపల్లి .

రైతుల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ జ్యోతుల నెహ్రూ, మాజీ మంత్రి యనమల రామకృష్ణ అన్నారు. సోమవారం గండేపల్లి మండలం జెడ్ రాగం పేట లో పరిణయ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట రైతు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతుల సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, రైతు పనిముట్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని



అన్నారు. దానిని అధిగమించి రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పథకాలను రెండు కళ్ళు లా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులను వీధులు పాలు చేసిన వారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మింగుడు పడక లేని పోని అవాకులు చవాకులు పేలుతూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఏదైనా పని చేసి చూపించాలి తప్ప తప్పుడు ప్రచారాలతో ముందుకు వచ్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని గుర్తు చేసుకోవాలన్నారు. సంవత్సర కాలంలోనే రోడ్లు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతిష్టమైన విధంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని ఈరోజు



ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయకులు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం.జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, డైరెక్టర్లుగా సుంకవల్లి రాజారావు, ఎర్రం శెట్టి వెంకటలక్ష్మి, సింగలూరి రామదీపు, బుదిరెడ్డి శ్రీనివాస్, బోధిరెడ్ల సుబ్బారావు, కడారి లక్ష్మి, గుమ్మల్ల అనంతలక్ష్మి, పీల వెంకటలక్ష్మి, నల్లమాటి మాధురి, దిబ్బ నాగమణి, మురళ్ళ నాగలక్ష్మి, షేక్ వల్లి, పిడుగు జయబాబు, దుర్గాప్రసాదులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మారిశెట్టి భద్రం, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, బోల్లం రెడ్డి రామకృష్ణ, రామకుర్తి నరసింహ, నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచులను డమ్మీలుగా వాడుకుంటున్న కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సర్పంచులను డమ్మీలుగా వాడుకుంటున్నారని, చిన్న మట్టపల్లి పంచాయితీ సర్పంచ్ పిట్ట రామారావు పిసా కమిటీ ఉప అధ్యక్షుడు కోటం జయరాజు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా సర్పంచులను డమ్మీలుగా వాడుకుంటున్నధని, ఎందుకంటే సర్పంచ్లను ఎన్నుకున్న ప్రజలు అభివృద్ధి పదంలో నడిపిస్తారు అనుకుంటే, ఈ ప్రభుత్వం పంచాయితీ నిధులను లేకుండా తల్లికి వందనం పథకానికి నిధుల్ని మళ్లించడం చాలా బాధాకరమని, పంచాయతీలో ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందని ప్రజలు అనుకుంటున్నారనీ వారు తెలిపారు. కనుక దీని మీద ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని సర్పంచులు తరపున ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

## సీతంపేట అగ్ని బాధితులకు టీజిఎస్ ఆర్టీసి వారు 25వేలు నగదు వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఇటీవల జరిగిన సీతంపేట గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి రెండు ఇళ్లు అగ్నికి ఆహుతి అయి సర్వంకోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలకు, టీజిఎస్ ఆర్టీసి వారు పంపించిన 25వేలు నగదు వితరణను అందించారు. భద్రాచలం ఆర్టీసీ డిపో బి మహేష్, టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ సిసిఎస్ సెక్రటరీ, అనిత సుధాకర్, దాసుకొండ నరసింహ రావు, రేవు ఉషారాణి, ఆర్ ఆర్ కె ప్రసాద్ ఈ నగదు వితరణను చేశారు. నగదు వితరణ చేసిన వారికి బాధిత కుటుంబాలు, గ్రామస్తులు వారికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## రేకపల్లి పిహెచ్సీ నీ పరిశీలించిన ఎంపీపీ, సిపిఎం బృందం





ప్రజాభూమి,వి.ఆర్.పురం:

మండల ప్రధాన కేంద్రం అయిన రేకపల్లిలో గల ప్రభుత్వ వైద్యశాలను ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్, సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి సీజనల్ రోగాలకు ముందు జాగ్రత్త చర్యగా మందులు సిద్ధం చేసి ఉంచాలని, అలానే గోదావరి వరదల సమయం సమీపిస్తున్న కారణంగా అన్ని రకాల రక్తపరీక్షలు సంబంధిత సామాగ్రి అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం. చినబాబు, మండల కార్యదర్శి పులి.సంతోష్, చినమట్టపల్లి ఎంపిటిసి పూనం ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, కమ్మిచిచ్చు సత్యనారాయణ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు సారా పాండురాజు, పిసా కార్యదర్శి వేటగాని సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి యు పాత విధానంతోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలి. (ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఏజెన్సీ ప్రాంతంలో పాత విధానమైన ఎం డి యు ద్వారా బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం వి ఆర్ పురం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎండియు ద్వారా పంపిణీ చేసే విధానాన్ని రద్దు చేసింది, దీని మూలంగా మారుమూల ప్రాంత ఆదివాసీలు బియ్యం నిత్యవసర సరుకులు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ఇది ప్రభుత్వం రద్దు చేయడం మూలంగానే ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఆదివాసీలు బియ్యం నిత్యవసర సరుకులు తీసుకోవాలంటే 3 నుండి 5 కిలోమీటర్లు వరకు నడిచి వెళ్లి తీసుకోవడం అనేది చాలా అవస్థలకు గురికావాల్సి వస్తుందని వారు తెలిపారు. గతంలో ఎం డి యు ద్వారా గ్రామ గ్రామాన బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ వలన మారుమూల రోడ్లు రవాణా సదుపాయాలు లేని ఆదివాసి ప్రాంతాల్లో ఎంతో మేలు కలిగింది, నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎం డి యు ద్వారా బియ్యం పంపిణీ నిలిపివేయడంతో ఆదివాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు, ప్రభుత్వం తక్షణమే పున పరిశీలించి తిరిగి పాత పద్ధతి ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ద్వారా గ్రామాల్లో బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీకి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఎంపిపి కారం లక్ష్మి, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు సోయం చినబాబు, కారం సుందరయ్య, వేటకాని సూరిబాబు, సారా పాండురాజు, పోడియం శ్రీరామ్ మూర్తి, కమ్మిసిచ్చు సత్తిబాబు, వడ్లాది రమేష్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి చర్యలు -- జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్వచ్ఛ ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్ లు, సమస్యలు, తదితర ఎన్నికల సంబంధిత అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి అంశాలు ఏమైనా ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిమ్ లు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు చేర్పులు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.ప్రస్తుతం జూన్ 14 నాటికి మార్పులు, చేర్పులు చేపట్టిన అనంతరం జిల్లాలో 7,46,647 మంది పురుష ఓటర్లు, 7,94,586 మంది స్త్రీలు, 50 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 15,41,283 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ బూత్ వివరాలు తెలిపే చిరునామాలో కులాల పేర్లతో కూడిన పదాలను వాడకుండా చూడాలని, అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన పత్రాలలో కొన్ని ఆంగ్ల పదాలను తెలుగు భాషకు తర్జుమా చేసే క్రమంలో సరైన పదాలను వాడాలని పలువురు రాజకీయ ప్రతినిధులు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన సలహాలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని భారత్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీవీ గజేంద్రరావు (బిజెపి), దిలీప్ కుమార్ (టీడీపీ), కొడాలి శర్మ (సిపిఐ(ఎం)), ఎస్. బాలాజీ (బీఎస్పీపి), మచిలీపట్నం ఉత్తర మండల తహసిల్దార్ నాగభూషణం, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం అమలుతో ప్రతి ఇంట్లో ఆనందం..

**ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో పథకం అమలు..**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తింప చేసిన ప్రభుత్వం.**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చి సరిగ్గా ఎడారి పూర్తయిన శుభ తరుణంలో రాష్ట్రంలోని విద్యార్థుల తల్లులు అందరికీ తమ ప్రభుత్వం కానుక అందిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా 'సూపర్ 6'లో ఒకటైన 'తల్లికి వందనం' పథకం అమలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని ఎంపీ స్వాగతించారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ప్రభుత్వం రూ.8,700 కోట్లు విడుదల చేసిందని ఎంపీ తెలిపారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని ఇచ్చిన మాట యువనేత, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారని ఎంపీ స్పష్టం చేశారు. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని తమ ప్రభుత్వం వర్తింప చేసిందని, సుమారు 11 లక్షల మంది వరకు ఉన్న వీరికి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు జమ చేస్తారని ఎంపీ తెలిపారు.


తల్లి లేని పిల్లలకు వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తారని, అలాగే అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేయటం జరుగుతుందని ఎంపీ వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలందరికీ కనిపించేలా ప్రదర్శిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. లబ్ధిపొందే విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారని ఎంపీ పేర్కొన్నారు.

ఒక బిడ్డ ఉన్నా... నలుగురు ఉన్నా... అందరికీ తల్లికి వందనం పథకం లబ్ది చేకూరుతుందని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుని... బటన్ నొక్కడం తప్ప చేసిందేమి లేదని, చేసింది గోరంత... చెప్పుకుంది కొండంతగా ప్రచారం చేసుకున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎద్దేవా చేశారు. తల్లికి వందనం పథకంలో తమ ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు విధించలేదని, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా పథకాన్ని వర్తింప చేసిందని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాత్రం ఒక్కరికి మాత్రమే పథకం వర్తింపజేసి తల్లులను మోసం చేసిందని ఎంపీ ఆరోపించారు.

తమ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తే, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 42 లక్షల మందికే ఇచ్చిందని, గతం కన్నా 25 లక్షల మంది అదనంగా ఈసారి లబ్ది పొందుతున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.8,745 కోట్లు ఇస్తే, గతంలో రూ.5,540 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, గత ప్రభుత్వం కంటే రూ.3,205 కోట్లు అదనంగా ఈ పథకం కోసం తమ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎంపీ వివరించారు. అంటే ఈ లెక్కన 5 ఏళ్ల కాలానికి వాళ్లకంటే రూ.16,000 కోట్లు ఎక్కువ ఇస్తున్నామని ఎంపీ తెలిపారు. సంక్షేమం అయినా అభివృద్ధి చేయాలన్నా అది తమ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని నిరూపించినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

## తల్లికి వందనం అమలుతో కోట హైస్కూల్లో కూటమి నేతల సంబరాలు

ప్రజాభూమి, కామవరపుకోట



తల్లికి వందనం అమలుతో కామవరపుకోటలో కూటమి నేతలు స్థానిక జడ్పీ హైస్కూల్లో సంబరాలు నిర్వహించారు. స్కూల్ కమిటీ అధ్యక్షులు డాన్ దివాకర్ బొబ్బిలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి.. హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కోనేరు సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్, హెచ్ఎం గవర్రాజు, గస్‌బాబు మాస్టర్, నెక్కలపు సూర్యనారాయణ, పందు జగదీష్, నూతి రాటాలు, ఘంటా శ్రీను, పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, నెక్కలపు గంగాధరరావు, నల్లమెల్లి సుధాకర్, మల్లెల్లి కాంతారావు, బందెల మోషే, గోరింక సతీష్, మద్దిపాటి లింగేశ్వరరావు, జాలపర్తి రాంబాబు, కాసన్నేని శ్రీహరి పాల్గొన్నారు.మండలంలో మొత్తం 7605 మంది తల్లులకు తల్లికి వందనం కింద ఎంపిక కాగా.. వీరిలో 6400 మందికి ఖాతాలకు నగదు జమచేయబడింది.. మిగిలిన 1150 మంది ఇన్ ఎలిజబుల్ లిస్టులో ఉన్నారు. ఏయే కారణాలతో వీరికి తల్లికి వందనం పడలేదో తెలుసుకునేందుకు సచివాలయాల్లో గ్రీవెన్స్ ద్వారా అప్లికేషన్లు తీసుకుంటున్నారు..

## అందరికీ మెరుగైన ఆరోగ్యం అందివ్వలన్న ప్రభుత్వ లక్ష్యానికి సికిల్ సెల్ ఎనిమియా కార్యక్రమం...

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,




స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు సికిల్ సెల్ ఎనిమియా కార్యక్రమానికి పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం, అందరకి మెరుగైన ఆరోగ్యం అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గిరిజనులకు వారసత్వంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రభుత్వం దృష్టి పెట్టి నిర్మూలనకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గతంలో ఈ వ్యాధి ఏజెన్సీ, మన్యం ప్రాంతంలో ఉండటంతో ప్రభుత్వం అక్కడే వైద్య సేవలు అందించేదన్నారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న గిరిజనులు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం సర్వే నిర్వహించి, గిరిజనులకు వైద్యసేవలు అందిస్తోందన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి 40 ఏళ్లలోపు వారి నుంచి రక్త నమూనాలు సేకరించి, వారికి చికిత్సలు అందిస్తున్నారన్నారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం పట్టణ ప్రాంత ఆసుపత్రులకు పంపుతున్నామన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో 14,312 మంది గిరిజనులు ఉండగా 7574 మందికి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు అవసరమైన కిట్లను ప్రభుత్వం ఆసుపత్రు లకు సరఫరా చేసింది. 7574 మందికి పరీక్షలు పూర్తి చేశారు. ఈ పరీక్షలకు మిగిలిన గిరిజనులు సహకరించాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూ నైజషన్ అధికారి డాక్టర్ పి. కోమల డిఎల్ఎటిఓ డాక్టర్ ఎన్. వసుంధర, డాక్టర్ హారిక, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.నిశాంత్, డాక్టర్ షమ్మీ కుమార్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 27న రాజమహేంద్రవరం రాక

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





ఈనెల 27వ తేదీన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రాజమహేంద్రవరం రానున్నారని,కాంగ్రెస్ అభిమానులు నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టికే విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.రాజమహేంద్రవరం రూరల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తాడాల కొండరాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రజాస్వామ్య సంరక్షణ. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా దేవి చౌక్ సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టి కే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఏడు బుల్లెట్ పాయింట్లను తయారుచేసింది అన్నారు... వీటిని కరపత్రాల ద్వారా ఇంటింటికి కాంగ్రెస్ అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళుతు న్నామన్నారు. ప్రస్తుతం సామాజిక న్యాయం జరగడం లేదన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.రూరల్ కోఆర్డినేటర్ తాడాల కొండరాజు మాట్లాడుతూ ఇంటింటికి కాంగ్రెస్ విధానం తీసుకెళ్లి కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, పిసిసి జనరల్ సెక్రెటరీ అరిగెల అరుణ కుమారి, ప్రచార కమిటీ చైర్మన్ వడయార్,కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోతా శారద,జనరల్ సెక్రటరీ చిన్నం మురళి, కాంగ్రెస్ నాయకులు భద్రం దొర, అబ్దుల్ షరీఫ్, పెచ్చేటి కోటేశ్వరరావు, సాక పుల్లారావు, పి సత్యనారాయణ రాజు, వులిసెటి సత్తిబాబు,కొత్తపల్లి జడ్జి నాగిరెడ్డి వెంకటేష్,తీగిరెడ్డి సూరిబాబు, డాక్టర్ వడాయర్ తదితరులు పాల్గొన్నారు

## : మీ కోసం పిజిఆర్ఎస్ కార్య క్రమంలో ప్రజల సమ స్యలు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం

### - కెఆర్ఆర్సి తాహసిల్దార్ బి. అచ్యుత కుమారి

ప్రజాభూమి ప్రతినిధి కొవ్వూరు



మీ కోసం పిజిఆర్ఎస్ కార్యక్ర మంలో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కొవ్వూరు, కెఆర్ఆర్సి తాహసిల్దార్ బి. అచ్యుత కుమారి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ - మీ కోసం వేదికలో వచ్చిన అర్జీలను సోమవారం అచ్యుత కుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ మీ కోసం పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం 15 అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారులు మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో త ప్పనిసరిగా హాజరయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చ ర్యలు తీసుకోవాలని తెలిపా రు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వ డం కోసం "1100 - మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమో దైన మీ అర్జీ యొక్క యదార్ధ స్థితిగతులు తెలుసుకో వచ్చు నని తెలిపారు.

**మీకోసంలో వచ్చినఅర్జీల:** కొవ్వూరు పట్టణానికి చెందిన విత్తం జగన్నాథరావు, 30 సెం ట్లు మా భూమిని సర్వే చేయిం చాలని అర్జీ సమర్పించుకు న్నారు. పెరవలి మండలం ముక్కా మల గ్రామానికి చెందిన ముసలి నాగపండు మా ఇంటి ముందు పంచాయతీ స్థలంలో అనధికారకంగా ఇల్లు నిర్మిస్తు న్నారు. కావున సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై పోలీసు ఉక్కు పాదం

## జగ్గంపేట సిఐ వై ఆర్ కె వెల్లడి

ప్రజా భూమి కిర్లంపూడి




కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారు ఎక్కడ ఎటువంటి జూద క్రీడలు జరుగ కుండా చూడాలని ఎవరైనా జూద క్రీడల నిర్వహణ లేదా జూద క్రీడలకు పాల్పడితే ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె సోమవారం తెలిపారు. ఈ చర్యలకు పాల్పడిన ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామ పంచాయతీకి చెందిన 6 మంది ఎవరైతే కోడి పందాలను ప్రోత్సాహం సేస్తున్నారో వారిని జగ్గంపేట సర్కిల్ ఆఫీసులో కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. అదేవిధంగా గండేపల్లి కు చెందిన ఒక ఆసామిని జూద క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్నందున అతనిపై బైండోవర్ కేసు నమోదు చేయడమైనది. సోమవారం జగ్గంపేట సి ఐ వై ఆర్ కె కి రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు మరియు సిబ్బందితో జగ్గంపేట మండలం గొల్లల కుంట గ్రామం శివారులో కోడి పందాలపై దాడి చేసి ఇద్దరు కోడిపందాళ్ళ రాయుళ్లు, రెండు పుంజులు ,రెండు కత్తులు , 3200 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది . ఎవరైనా జూద క్రీడలకు పాల్పడిన, నిర్వహించిన కఠిన చర్యలు తప్పవు సీఐ వై ఆర్ కే తెలిపారు.

# కమ్మిరెడ్డి పాలెం నుంచి వాడపాలెం రహదారి అభివృద్ధి మూడు కోట్లతో నిర్మాణం

## ఎమ్మెల్యే సత్యానందరావు




ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

వైసిపి హయంలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.కొత్తపేట నుంచి వాడపాలెం వరకూ 3 కోట్ల రూపాయలతో త్వరలో నిర్మాణం చేపట్టనున్న రహదారిని సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ పి రామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ డివిజనల్ ఆఫీసర్ ఏవి సూర్యనారాయణ లతో కల్సి పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న ఈ రహదారికి ఇటీవలే నిధులు మంజూరు అయ్యాయి. అత్యంత పారదర్శకంగా రహదారి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో జె ఈ వీరభద్రరావు, తాసిల్దార్ రాంబాబు,త్సమా బాబు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి లో యోగ ఆంధ్ర కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోనసీమ కలెక్టర్ మహేష్ కుమార్ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు






ప్రజా భూమి వాడపల్లి

శ్రీ వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ వేదిక వద్ద ఫ్యామిలీ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ వేదిక వద్ద సోమవారం "ఫ్యామిలీ యోగాంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు రావిరాల మహేష్ కుమార్ , జిల్లా కలెక్టర్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం వారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు , మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను, యోగా భారతదేశ వారసత్వ సంపదగా, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు దోహదపడే సాధనగా అభివర్ణిస్తూ, ఆధునిక జీవనశైలిలో ప్రజలు అనేక రుగ్మతలతో బాధపడుతున్న కాలంలో యోగా, ప్రాణాయామ సాధన ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లు చాలా ప్రతిష్టాత్మకంగా, ప్రజాభిముఖంగా ఉన్నాయని వేదికల నిర్మాణం, సౌండ్ సిస్టమ్, పార్కింగ్ ఏర్పాట్లు, ఆలయ ప్రాంగణంలో శుభ్రత, నీటి సరఫరా, వైద్య సదుపాయాలు ఇలా ప్రతి ఏర్పాటులోనూ నిర్వాహకుల సమర్థత స్పష్టంగా కనిపించిందన్నారు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వంటి పుణ్యక్షేత్రంలో, ఆహ్లాదకర వాతావరణంలో యోగా చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞతతో యోగా ప్రపంచానికి పరిచయమైందని అన్నారు.ఈ యోగాంధ్ర కార్యక్రమంలో యోగాసన ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మమ్మ, తాతయ్యలు వారి పిల్లలుతో మరియు మనవలతో ఒక కుటుంబం గా కలిసి, దాదాపుగా 4 వేల మంది పైబడి, యోగా సాధన చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ , ఆర్డీవో తో పాటుగా డివిజనల్ మరియు మండల స్థాయి అధికారులు స్వయంగా యోగా చేయడం ద్వారా ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా, కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంతో వాడపల్లి గ్రామం ఆధ్యాత్మికత, ఆరోగ్యం, సామూహిక చైతన్యం కలగలిసిన ఒక దివ్య కేంద్రంగా మారిందని, ఈ స్థాయిలో, ఇంత అద్భుతంగా ఒక గ్రామస్థాయిలో కార్యక్రమం అద్భుతంగా నిర్వహించడంలో భాగమైన ప్రతి శాఖాధికారులు, సిబ్బందీ అత్యుత్తమ నిబద్ధతతో పనిచేశారనీ, వారితో పాటుగా సహకరించిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన తదుపరి ఆత్రేయపురం ఎంపీడీఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఓటు ఆఫ్ థాంక్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. యల్. ఎన్.రాజ కుమారి, పి.డి.డ్వామా, పి.డి.డి.ఆర్.డి.ఎ., డిప్యూటీ డి. ఇ. ఓ, కొత్తపేట లక్ష్మణరావు, డి.ఎల్.డి.ఓ. కొత్తపేట టి.వి. రాజేశ్వరరావు, ఆయుష్ డిపార్ట్ మెంట్ వైద్యులు , వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, దేవాలయ డిప్యూటి కమీషనర్, వాడపల్లి, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది, యోగా, వ్యాయామపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ జి గ్రూపుల నిర్వహణకు ఉచితంగా టాబులను అందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని ఎస్ ఎస్ జి గ్రూపుల నిర్మాణం ఎస్ఎల్ఎఫ్ గ్రూపుల నిర్మాణం ఆధార్ సీడింగ్ బ్యాంకు లింకేజ్ శ్రీనిధి వడ్డీ లేని రుణాలు వంటి కార్యనిర్వహణకు ప్రభుత్వం అందించిన టాబ్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ సోమవారం ఆ గ్రూపుల నిర్వహించే రిసోర్స్ పర్సన్ కు ప్రత్తిపాడు మండలం పెద్ద సంఖ్యలపూడి గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కి ఉచితంగా సాంసంగ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఏలేశ్వరం అర్బన్ రూరల్ ప్రాంతాలలో ఉన్న డ్వాక్రా మహిళలకు ఇచ్చే ప్రయోజనాలతో పాటు వారికి ప్రభుత్వం అందించవలసిన సేవలను కూడా ఈ ట్యాబుల ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు వివరించేందుకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ట్యాబ్ వినియోగం ద్వారా సాంకేతిక ఆర్థిక ఆరోగ్యం సామాజిక అభివృద్ధి సేవలను కూడా రిసోర్స్ పర్సన్స్ ఆన్లైన్లో సులభతరంగా ఎంతగానో దోహదపడతాయన్నారు అంతేకాక ప్రభుత్వ ఉన్నతాధికారులకు గ్రామాలు పట్టణాల పరిధిలో ఉన్న వివిధ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడతాయని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ట్యాబుల ద్వారా 26 మంది రిసోర్స్ పర్సన్స్ కి ఏలేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల తో పాటు అర్బన్ ఏరియా అయిన ఏలేశ్వరం నగర పంచాయతీలో కూడా వీటి ప్రయోజనం ఎంతో ఉందన్నారు వీటిని రిసోర్స్ పర్సన్ సక్రమంగా సద్వినియోగపరిచి ఎస్ ఎస్ జి గ్రూపులకు ఎస్ఎల్ఎఫ్ గ్రూపులకు మేలైన సేవలు అందించడమే కాకుండా బ్యాంకు లింకేజీలు వడ్డీ లేని రుణాలు శ్రీనిధి వంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకు వివరించడమే కాకుండా డ్వాక్రా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నాయకులు ఎస్ ఎస్ జి గ్రూపుల నాయకులు రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ఈ వారం అన్న క్యాంటీన్ దాతగోకవరం మండలం టిడిపి యువనేత పల్లెల బాబి ప్రసన్న దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గోకవరం మండలం టిడిపి యువనాయకులు పల్లెల బాబి సతీమణి శ్రీమతి ప్రసన్న పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు,గండ్రెడ్డి సన్యాసిరావు, పైల శ్రీనివాసరావు, చిటికెల పాండు, బదిరెడ్డి దుర్గాప్రసాద్, పదిలం శివ, బండారు వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సాగులో ఉన్న భూములకు హక్కు కల్పించాలి... పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి.

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు






ప్రత్తిపాడు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆద్వర్యంలో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలి ఇవ్వాలని అలాగే పేద ప్రజల ఇళ్ల స్థలాలకు పట్టాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేబరేషన్ పార్టీ కార్యాలయం నుండి కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ చేసి ధర్నా చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారావు లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగిపాటి అర్జున్ రావు రాజాల రత్నం పేరూరి లక్ష్మి సామి రెడ్డి నారాయణమూర్తి రేచు కట్ల సింహాచలం మానుకొండ లచ్చబాబు తాడి నాగేశ్వరరావు చిన్నం అర్జునరావు గూడ శివ అనుసూరి లక్ష్మి మాస రాజమణిలు పాల్గొని మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం లో ఉన్న పేద ప్రజల సాగు చేసుకుంటున్నా భూములు కి హక్కులు కల్పించాలని ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న పేదలకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని 200 రోజులు పని దినాలు కల్పించాలని ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికులకు చట్టబద్ధంగా 14 రోజుల్లో వేతనం ఇవ్వాలని ఉపాధి హామీ పథకాన్ని రైతాంగానికి అనుసంధానం చేయాలన్నారు. కాకినాడ జిల్లాలో గిరిజన గ్రామాలకు ప్రత్యేక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని వ్యవసాయ ఆధారిత ప్రైవేటు పరిశ్రమంలో 80 శాతం స్థానికులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాక వలస కార్మికులకు రక్షణ హామీ చట్టాన్ని అమలు చేయాలని అన్ని కులాలకు పేద కుటుంబాలకు విద్యుత్తు వంట గ్యాస్ త్రాగునీరు వైద్యం విద్య వసతులు ఉచితంగా కల్పించాలని గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలను ప్రభుత్వ ఉద్యోగాలుగా రెగ్యులర్ చేయాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిరుద్యోగులకు 5000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని 18 ఏళ్ల నిండిన మహిళలకు 1500 వంతున ఇస్తామని హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కగారు ఆపరేషన్ పేరుతో ఆదివాసీ లపై మావో లు పై జరుగుతున్న దాడులు నిలిపివెయ్యలి అని వారు డిమాండ్ చేశారు.

# హామీలు నెరవేర్చకపోతే విశ్వాసం కోల్పోతాం:రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్

ప్రజాభూమి,రామచంద్రపురం.





ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాజకీయ పార్టీలు పై విశ్వాసం సన్నగిల్లుతుందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. ఈ మేరకు రామచంద్రపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి నేతలతో బాబు అంటే మోసం జగన్ అంటే నమ్మకం అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బోసు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం అయిందని ఇప్పటివరకు వైసీపీ తరుపున తాము పెద్దగా స్పందించలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు తరఫున మీ ద్వారా తీసుకువెళ్లాలని కోరారు. ఇటీవల కాలంలో రాజకీయ పార్టీలకు ఒక అలవాటుగా మారిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్నికల తర్వాత ఆమలు జరగకపోవడం, ఎన్నికల్లో ఇతర పార్టీల మీద దుష్ప్రచారం చేయడం రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలకు ఒక భరోసా కల్పించాలని ఇచ్చిన ప్రతి మాట అమలు జరపాలని చేయకపోతే ప్రజల్లో విశ్వాసం కోల్పోతా మన్నారు. గత ప్రభుత్వం హయాంలో కోవిడ్ కారణంగా 66.110 కోట్ల రూపాయలు ఆదాయం కోల్పోయామని అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు జరిపిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఎందుకు తాము గర్వపడుతున్నామని బోస్ పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో కేవలం మూడు లక్షల 50 వేల కోట్ల రూపాయలు మాత్రమే సంక్షేమ పథకాలకు అప్పులు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంతకుమించి అప్పులు చేసిందని తెలిపారు. 67% వ్యవసాయ ఆధారమైన రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారని అందులో 45 శాతం కౌరలు రైతులే ఉన్నారని వారికి ఇప్పటివరకు ఏ విధమైన భరోసా ప్రభుత్వం కల్పించలేదని బోసు అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రభుత్వం వాటాతో పాటు రైతులకు సంవత్సరానికి 13,500 రూపాయలు ఇవ్వడం జరిగిందని సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రస్తుతం ఎస్సీ సామాజిక వర్గానికి ఏ విధమైన సంక్షేమ పథకాలు లేకుండా చేశారని దుయ్యబట్టారు. వైద్య పరంగా అయితే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వస్తా యని ఆశించామని దాన్ని ప్రైవేటుపరం చేసే ఆలో చనలో ప్రభుత్వం ఉందని అలా చేస్తే రాష్ట్ర ప్రజల విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. 14 సంవత్సరాల ముఖ్య మంత్రిగా అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుకి అన్నీ తెలుసని ఎప్పటికైనా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేయాలని సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో రామచంద్రపురం వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ,నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి నేతలు ,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలి

## డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





భారతీయుల సనాతన సంపద అయిన యోగాను తమ జీవనశైలిలో ప్రతిఒక్కరూ భాగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ సూచించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ వద్ద సోమవారం జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ప్రసంగిస్తూ.. యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా నేటి యువత యోగ సాధన పట్ల మక్కువ పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చని.. కనుక తల్లితండ్రులు, గురువులు తమ పిల్లలను యోగా వైపు ప్రోత్సహించాలని కోరారు. ప్రతిరోజు యోగా, వ్యాయామంతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చన్నారు. సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని పేర్కొన్నారు. కనుక నగర ప్రజలు యోగా విశిష్టతను గుర్తించి ప్రయోజనం పొందాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ (ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ పి.వి.బి.రమణ రావు, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఎం ఆదేశాలు మేరకు దివ్యాంగరాలుకు 72గజాల స్థలం కేటాయింపు
## కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

అమలాపురం గొల్లగూడెం కి చెందిన రాజుల పూడి ఆరుద్ర కుమార్తె సాయి లక్ష్మీ చంద్రకి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం కామనగరువులో 72 గజాల స్థలానికి పట్టాను అందజేసారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వాళ్ల బంధువులతో జరిగిన తగాదాలు మూలంగా దివ్యాంగు రాలుగా సాయి లక్ష్మి చంద్ర మారిందని మే 31వ తేదీన కాట్రేనికోన మండలం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తొలుతగా సాయి లక్ష్మీ చంద్ర కలవడం జరిగిం దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు ఈ అమ్మాయికి ఉద్యోగం, ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారని ఆ మేరకు ఇంటి స్థలాన్ని అందించడం జరిగిందన్నారు రెవెన్యూ సిబ్బంది ఇంటి స్థల సరిహద్దులను నిర్ధా రించి అప్పగించాలని ఆదేశించారు. త్వరలో ఉద్యోగం కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు తల్లి ఆరుద్ర మాట్లాడుతూ ఆస్తి తగాదాల్లో దివ్యంగురాలుగా మారిన తమ కుమార్తె సాయి లక్ష్మి చంద్రకు రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన మూడో రోజునే రూ 5 లక్షలు పరిహారంగా అందించారని తెలిపారు. చెయ్యేరు పర్యటనలో కలిసిన తమకు ఇల్లు ఉద్యోగం ఇప్పిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇంటి స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటి స్థలం పంపిణీ కార్యక్రమంలో డి ఆర్వో రాజకుమారి, తాహసిల్దార్ అశోక్ విఆర్ఓ లు పాల్గొన్నారు.

## విపత్తుల స్పందన దళంనకు శాశ్వత భవనం
## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తర చుగా సంభవించే తుఫా న్లు, గోదావరి వరదలు, చ మురు సంస్థల గ్యాస్ లీకేజీ వంటి విపత్కర పరిస్థితులలో ముంపు బాధితులను తక్షణమే ఆదుకుని ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గించే దిశగా శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్ట కలెక్టర్ మహేష్ కుమార్ తెలి పారు. అమలాపురం తసి ల్దార్ కార్యాలయం వెనుక భాగాన ఉన్న పాత జైలు భవనాన్ని రాష్ట్ర విపత్తుల స్పందన దళం స్థావరం ఏర్పాటుకై శ్రీకారం చుట్టారు. ఈ మేరకు సోమవారం ఆయన తాసిల్దార్ కార్యాలయం వెనుక ఉన్న జైలు భవనాన్ని పరిశీలించారు. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ప్రకృతి మానవ నిర్మిత విపత్తులకు వెను వెంటనే ప్రతిస్పందించ డానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక దళం స్థానికంగా స్థావరంలో నివాసం ఉంటే ఆస్తి ప్రాణ నష్టాలు గణనీయంగా తగ్గించవ చ్చునని తెలిపారు ఈ బృందం విపత్తు ఉపశ మనం, రెస్క్యూ కార్యకలాపాల కోసం శిక్షణ పొందిరిస్క్యూ ఆపరేషన్ల నిర్వహణకు సిద్ధంగా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమలాపురం మున్సిపల్ కమీషనర్ గా నిర్మల్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాఅమలాపురం మున్సిపల్ కమీషనర్గా వి. నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో కమీషనర్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన నిర్మల్ కుమార్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులను అధికారులను సమన్వ యం చేసుకుంటూ అమలాపురం పురపాలక సంఘం అభివృద్ధికికృషి చేస్తానని ఆయన చెప్పారు. జిల్లాలో అమలా పురం పట్టణం జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు సమిష్టిగా కృషి చేసి అభివృద్ధికి మార్గం సుగమం చేద్దామని అన్నారు. ముఖ్యంగా రక్షిత మంచి నీటి సరఫరా, రహదారుల నిర్మాణం, పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

## తల్లికి వందనంఎలా వున్నా సైబర్ మోసగాళ్లతో జాగ్రత్త

ప్రజాభూమి అమలాపురం



తల్లికి వందనం పడిందో లేదో తెలుసుకునే కంగారులో బయట నుండి సైబర్ నేరగాళ్లనుండి వచ్చే ఫోన్ కుఓటిపి చెప్పారా ఉన్నవి కాస్తా పోగొట్టుకునే పరిస్థితి వుందని ఉప్పలగుప్తం ఎస్ఐ సిహెచ్చ్ రాజేష్ అన్నారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా లేదా మేము చెక్ చేసి చెప్తాం ఓటీపీ చెప్పండి అంటూ ఎవరైనా కాల్ చేస్తే ఎటువంటి వివరాలు వారికి ఇవ్వవద్దని ఆయన హెచ్చరించారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని ఆయన జాగ్రత్తలు సూచించారు. వివరాలు కావాలి అంటే ప్రభుత్వ వాట్సప్ నెంబర్ కి మెసేజ్ చేయాలని లేదా నేరుగా సచివాలయం కి వెళ్లి తెలుసుకోవాలన్నారు.. ప్రజలంతా ఈ హెచ్చరికలు అవగాహన చేసుకోవాలని కోరారు.

## నేరస్తులకు సింహ స్వప్నంగామారిన హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్, కానిస్టేబుల్ ప్రసాద్..

ప్రజా భూమి కోరుకొండ





కోరుకొండ పరిధిలో నివాసం ఉంటు అనేక రాష్ట్రాల్లో ఇంటి నేరాలు , గంజాయి అక్రమ రవాణా కరుడు కట్టిన అంతర్ జాతీయ నేరగాడుగా పేరు గాంచిన కాళ్ల నరేష్ ని అత్యంత చాక చక్యంగా ఉన్నత అధికారుల సూచనలు మేరకు హెడ్ కానిస్టేబుల్ యేరిచర్ల ఉదయ్ భాస్కర్ , కానిస్టేబుల్ ఎస్. ఆర్. డి. వి. ప్రసాద్ సహాసోపేతగా పట్టుకున్నారు . ఈ అంతర్ జాతీయ నేరగాడు కాళ్ల నరేష్ పై పలు రాష్ట్రాల్లో సుమారు 90 కేసులు పై భడి వున్నాయి. ఈ నేరగాడిని పట్టుకోవ టానికి ఇప్పటికే కర్ణాటక, ఇతర కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర పోలీస్ లు పట్టుకోవటానికి అవిశ్రాంతంగా తిరుగుతున్నారు. కాళ్ల నరేష్ మోస్ట్ వాంటెడ్ నేరగాడిగా పేరుగాంచి అనేక ప్రాంతాల పోలీస్ లను ముప్పు తిప్పలు పెడుతున్నాడు . కాళ్ళ నరేష్ ను కోరుకొండ పోలీస్ లు పట్టుకోవటంలో పోలీసులు ప్రతిష్ట ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది .కోరుకొండ పోలీస్ సర్కిల్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్ నేరస్తులకు సింహ స్వప్నంగా మారారు . వీరిని నేరాల కట్టడిలో ఎంతగానో ప్రోత్సహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి , నార్త్ జోన్ డి ఎస్ పి, కోరుకొండ సి ఐ, ఎస్ ఐ లను కోరుకొండ మండల ప్రజలు కితాబులతో ముంచేత్తుతున్నారు . హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ బాస్కర్ , కానిస్టేబుల్ ప్రసాద్ లు పోలీస్ యూనిఫామ్ ప్రతిష్ట లను పెంచటంలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నందుకు మా సంస్థ తరుపున ప్రత్యేక అభినందనలను తెలియచేస్తున్నాము

## అంతర్వేదిలో బోటునుండి జారిపడి ఇద్దరు జాలర్లు గల్లంతు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిలో విషాదంనెలకుంది .సముద్రంలో బోటు నుంచి జారిపడిఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారు. ఒకరు మృతి చెందగామరొకరు గల్లంతయ్యారు. నాగిని రాము మృత దేహం లభ్యం కాగాగల్లంతైన పోతు రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బంధువులు రోదన అప్రాంతమంతా వ్యాపించింది.

## అర్జీదారులకు న్యాయమైన పరిష్కారం చూపాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అర్జీ దారులకు నూటికి నూరు శాతం నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లాస్థాయి అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్ర మంలో కలెక్టర్ డిఆర్ఓ రాజకు మారి, డ్వామా పిడిఎస్ మధుసూదన్, ఏవో కాశి విశ్వేశ్వరరావు, ఎస్డిసి కృష్ణమూర్తి, డిఎల్డిఓ రాజేశ్వరరావులుతో కలసి పాల్గొన్నారు. అర్జీ దారుల నుండి సుమా రుగా 255 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధికారులు అర్జీదారుల సమస్యల పై సాను కూలంగా స్పంది స్తూ ప్రజాసమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కార మార్గాలు అందించాలని లేనిపక్షంలో ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో రీఓపెన్కు ఆస్కారం ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు ప్రతి అర్జీని ప్రాథమికంగా క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారిస్తూ అర్జీదారు ని సంతృప్తే ధ్యేయంగా పరిష్కార మార్గాలను చూపాలని స్పష్టం చేశారు. పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాద న్నారు. అర్జీదారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసు కోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తు లను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి లో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత శాఖల జిల్లా అధికారుల తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయి తీరాజ్ ఎస్సీ పి రామకృ ష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ.సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఏ ఎస్ ఓ శరత్, సహాయ పౌరసర ఫరాల మేనేజర్ నాగేశ్వర రావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కరపత్రాలు ద్వారా బిజెపి సంక్షేమ అభివృద్ధి ప్రచారం:జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల పిలుపు

ప్రజాభూమి,కాజులూరు.



కేంద్ర రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ప్రజలకు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరుకూ కరపత్రాలు ద్వారా తెలియజేయాలని కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ కాజులూరు మండల బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో శ్రీరామ్ నగర్ కాలనీ నందు మండల బిజెపి కార్యకర్తలు సమావేశం మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాధించిన విజయాలను కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్య నారాయణ తెలియజేశారు. మోదీ దేశ ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వద్దకు చేర్చడం అధిక సంఖ్యలో ప్రభుత్వ పథకాలు ప్రయోజనం చేకూరేలాగా సేవ, సుపరి పాలన, పేదల సంక్షేమం, వికసిత్ భారతదేశంగా అవతరించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని అడబాల ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి మోదీ 11 వత్సరాలు పాలన కో కన్వీనర్ భార్గవ్ చౌదరి, పర్యావరణ కార్యక్రమ జిల్లా కో కన్వినర్ సలాది వీరబాబు లు హజరై బిజెపి పార్టీ విధి విదానాలు తదితర విషయాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో వికసిత్ భారత 2047 ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో బాగంగా మొక్కలు నాటారు. నరేంద్రమోడీ దేశ, మన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కళ్యాణ్ అన్నిమోజన, జలజీవన్, మిషన్, ఉచిత గ్యాస్, సుపరిపాలన,ప్రతీ పోలింగ్ బూత్ లోనూ 100 కరపత్రాలు పంపిణీ, అంతర్జాతీయ యోగ దినోత్సవం 21-6-25' సందర్భంగా యోగ కార్యక్రమాలు నిర్వహించడం , ఎమర్జెన్సీ డే25-6-25, సందర్భంగా కాగడాలతో ర్యాలీ, ఇలాంటి తదితర కార్యక్రమాలు, వచ్చే యాభై రోజులలో చేయాల్సన అవసరం ఉన్న కారణంగా ఆదివారం ఈకార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



## అంగన్వాడిల పిల్లలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాభూమి,రామచంద్రపురం.




అంగన్వాడీల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పలువురు అంగన్వాడీలు రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈమేరకు సోమవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూరాష్ట్రంలో అంగన్వాడీ లంతా పేద కుటుంబాలకు చెందిన వారని పేద గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నాని అన్నారు, అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడంలేదని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సర్కులర్ జారీ చేశారని తెలిపారు 12వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు అంగన్వాడీ వర్కర్లకు 11,500 రూపాయలు, హెల్పర్, మినీ వర్కర్ కు 7000 రూపాయిలు గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని కానీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదైనందు సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదని అంగన్వాడి పిల్లలకు తల్లికి వందనం కానీ, రిటైర్ అయిన వారికి పెన్షన్ రావడం లేదన్నారు రేషన్ కార్డులకు అప్లై చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులని తిరస్కరిస్తున్నారని కావున అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈసంధర్భంగా డిమాండ్ చేశారు. తొలుత ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఆర్డీవో అఖిల కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమారి, వి ఎల్రత్నం, బి టి ఎల్మాణిక్యాంబ, వెంకటరత్నం ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోధైర్యం, ఆత్మ నిబ్బరం మీ గమ్యం కావాలి: వికలాంగులకు మంత్రి సుభాష్ పిలుపు.

### రూ.86 లక్షలతో 290 మందికి కృత్రిమ ఉపకరణాల పంపిణీ

ప్రజాభూమి,రామచంద్రపురం.




ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అండగా ఉండి ఆదుకుంటామని, మీరు మనో ధైర్యంతో, ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకరణాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సకలాంగులు మాదిరిగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ విభిన్న ప్రతిభావం తులైన దివ్యాంగులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా రూ. 86 లక్షలతో 290 మంది దివ్యాంగులకు 554 కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచే స్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్, దృష్టిలోపం, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణ సిబ్బంది, ఆసుపత్రులు ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనంది స్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు మరియు వికలాంగు లకుతగిన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తుందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ. 4 కోట్లు సంస్థ కేటాయించిందని దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గానికి రూ.86 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 68, ట్రై సైకిళ్లు 41, వీల్ చైర్లు 62, నడక కర్రలు 30, మందికి, అత్యధిక డిజిటల్ వినికిడి యంత్రాలు బ్యాటరీలతో సహా 22 మందికి ఉచితంగా ఆయన సంస్థ తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, పి ఓ రవి శంకర్, శివాసిస్ పట్నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వి వి వి ఎస్ లక్ష్మణరావు, మంత్రి తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ, ఎంపీడీవోలు పద్మజ్యోతి, రాంబాబు, శ్రీనివాస్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతిపత్రం

ప్రజాభూమి,రామచంద్రపురం.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల కి వినతి పత్రం అందజేశారు . ఈమేరకు సోమవారం రామచంద్ర పురం బిజెపి నాయకులు రామచంద్ర పురం మెయిన్ రోడ్ లో ఉన్న సబ్ రిజిస్టర్ ఆఫీస్ శిధిలావస్థలో ఉందని, ఎంతో విలువ గల ఈ ఆఫీసును మళ్లీ కొత్తగా నిర్మించాలని ఈసంధర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు దూనే శీను, బిజెపి నాయకులు కొట్టువాడ హరిబాబు ,కేశవ రాఘవేంద్ర ,ఖండవల్లి సత్యనారాయణ తదితరులు ఆర్డీవో ని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.



## ప్రత్తిపాడు మండల ఏవోగా బాధ్యతలు స్వీకరించిన ఏవో జోకా అమృత

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండల పరిధిలో ఉన్న రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని ఏవో జోకా అమృత అన్నారు. సోమవారం ప్రత్తిపాడు మండలం వ్యవసాయ శాఖాధికా రిణిగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసిన గంగాధర్ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏవో జోకా అమృత స్థానిక వ్యవసాయ సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ సమన్వయంతో విధులు నిర్వహించి,రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఆమెను వ్యవసాయ సిబ్బంది పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ప్రజాభూమి



## వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా చల్లా సునీల్ కుమార్



ప్రజాభూమి,వేముల

వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా వైయస్ ఆర్ కడప జిల్లా వేముల మండలం బచ్చయ్యగారిపల్లి కి చెందిన మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ కుమారుడు చల్లా సునీల్ కుమార్ ను మాజీ ముఖ్యమంత్రి,వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు,కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆశీస్సులతో నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగావై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా నియమితులు అయిన చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా నియమించిన మాజీ ముఖ్యమంత్రి,వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి,కడప జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి,మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి కి,జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని,రాబోయే 2029 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా సమన్వయంతో పని చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకునేలా కృషిచేస్తాం అన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ కమిటీలో లక్ష్మిరెడ్డి స్థానం

ప్రజాభూమి తొండూరు:



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా యువజన విభాగం కమిటీలో లక్ష్మిరెడ్డికి నియమితులయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూమాజీ ముఖ్య మంత్రివై.యస్. జగన్ మోహన్ రెడ్డి కికడప ఎంపీఅవినాష్ రెడ్డి కి,జిల్లా అధ్యక్షుదురవీంద్రనాథ రెడ్డి కి,తొండూరు మండల ఇంచార్జ్ వైయస్ మదన్మోహన్ రెడ్డి కి,విభజన విభాగం జిల్లా అధ్యక్షుడుదేవి రెడ్డి ఆదిత్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా ఉన్నారు. పార్టీ ప్రతిష్టత కోసం పెద్దల ఆదేశాల ప్రకారం, పార్టీ కోసం నిరంతరం కష్టించి పనిచేస్తానని నా నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటు ఆయన తెలిపారు.

## పాఠశాల,కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తే ఉద్యమిస్తాం

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాల,కళాశాల యజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తే తీవ్రంగా ఉద్యమిస్తామని సిపిఐ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హెచ్చరించారు. సోమవారం ఏఐయస్ఎ పులివెందుల పట్టణ కమిటీ దినేష్ కుమార్, నరేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమానికి సిపిఐ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హాజరై విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఫీజుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నప్పటికీ ఫీజుల విషయములో తల్లిదండ్రులు మానసిక ఆందోళనకు చెందుతున్నారని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించి న ప్రకారము ఫీజులు వసూలు చేయాలని, దానితో పాటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బాలికలకు ప్రత్యేక అవసరాలను ఏర్పాటు చేయా లని అన్నారు. భవిష్యత్తులో ఏ ప్రైవేటు విద్యాసం స్థలోనైనా ఫీజుల కోసం వేధింపులు జరిగిన, అధిక ఫీజులకు పాల్పడిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్ఎ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సోషల్ మీడియా కార్యదర్శిగా పవన్ కుమార్

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకువై.యస్.ఆర్. జిల్లా సోషియల్ మీడియా విభాగ కమిటీలో మరో సారి కార్యదర్శిగా పవన్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు సోమవారం జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని కట్టబెట్టిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, పార్లమెంట్ సభ్యు లు వైయస్ అవినాష్ రెడ్డి కి, వైయస్ భాస్కర్ రెడ్డి కి,దేవిరెడ్డి శంకర్ రెడ్డి కి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. నన్ను నమ్మి నాకు మరింత బాధ్యతను అప్పగించినందుకు పార్టీ కోసం అన్ని విధాలుగా మరింతా సేవలు అందించేం దుకు శక్తి వంతన కృషి చేస్తా అన్నారు.

## జమ్మలమడుగు పట్టణ టిడిపి పరిశీలకునిగా రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. జమ్మలమడుగు పట్టణ టిడిపి పరిశీలకునిగా వేంపల్లె కు చెందిన రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్ ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల వేంపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కడప జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేంపల్లె మండల నాయకులకు, సహకరించిన వారందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. జమ్మలమడుగు పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానని మేదర రవికుమార్ తెలిపారు.

## వైయస్ ఆర్ కడప జిల్లా రైతు విభాగం కార్యవర్గ సభ్యుడిగా ఎల్. ఎన్ కృష్ణారెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఇటీవల వైయస్సార్ కడప జిల్లా పలు విభాగాల కమిటీలను నియమించింది . ఇందులో భాగంగా చక్రాయపేట మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్. ఎన్.కృష్ణారెడ్డికి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. రైతు సంక్షేమం కోసం పాటుపడతానని ఆయన అన్నారు. రైతుల కష్టాలను, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేస్తానని ఆయన అన్నారు. తన నమ్మి తనకు పదవి అవకాశం కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డికి, వైయస్ కొండారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో 6 7 8 తరగతులు ఎత్తివేయడంపై తల్లిదండ్రులు ఆందోళన

### చిన్న కొత్తపల్లిలో పాఠశాల ప్రధాన గేట్లు మూసివేసి నిరసన తెలిపిన విద్యార్థి తల్లిదండ్రులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో సోమవారం నాడు మండల ప్రాథమిక పాఠశాల లో 6 7 8 తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ గేట్లు మూసివేసి ఉపాధ్యాయులను లోనికి వెళ్లనికుండా నిరసన తెలిపారు అరెస్టులకు భయపడం ప్రాణ త్యాగానికైనా సిద్ధం అంటున్న 6 7 8 తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు వివరాల్లోకి వెళితే ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1946లో స్థాపించబడింది గత వైయస్సార్ ప్రభుత్వంలో మండల ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఆరు ఏడు ఎనిమిది తరగతులను ఒంటిమిట్ట మండల జడ్పీ హైస్కూల్ కు తరలిస్తామని ప్రతిపాదన తీసుకురావడం జరిగినది ఈ వ్యవహారంపై అప్పట్లో గ్రామస్తులు వ్యతిరేకించడం జరిగిందని అన్నారు ప్రస్తుతం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో కూడా అదే విధంగా అధికారులు ఆరు ఏడు ఎనిమిది తరగతులను ఒంటిమిట్ట జడ్పీ హైస్కూల్ కు మార్చడంపై చిన్న కొత్తపల్లి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టారు ఇందులో భాగంగా చిన్న కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల దగ్గర ధర్నా నిర్వహించారు తల్లి దండ్రులు ఆందోళనలో అరెస్టు కైనా సిద్ధం ప్రాణ త్యాగానికైనా సిద్ధం ఈ సమస్యను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లడంతో డీఈవో గారికి చరవాణి ద్వారా ఈ విషయాన్ని మాట్లాడి తప్పకుండా నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు కచ్చితంగా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు స్కూల్ కమిటీ చైర్మన్ బోర్సు రాజేష్ తమ్మినేని మధుసూదన్ బత్తల సురేష్ తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పందించి ఇక్కడి విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయండి

### రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:



అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒంటిమిట్ట గ్రామపంచాయతీ సెక్రటరీ సుధాకర్ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా వేదిక కార్యక్రమంలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ గారికి ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీకి సంబంధించిన లక్షలాది రూపాయలు విలువ చేసే గ్రామ కంఠం మరియు రోడ్లను సైతం అక్రమ దారులు కబ్జా చేసి ఆక్రమించుకొని రేకుల షెడ్లు నిర్మాణం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అక్రమ దారుల నుండి లంచంగా పెద్ద మొత్తాన్ని సెక్రటరీ స్వీకరించి ఆక్రమణలను తొలగించకుండా ఇది నా డ్యూటీ కాదు అనేలా ప్రవర్తిస్తున్నారని అన్నారు ఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారంపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అన్నారు ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయం వెనుక ఉన్న 80 సెండ్ల ఈ స్థలంలో ఏడాది ఏప్రిల్ మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన శిబిరాలు ప్రతి ఏడాది ఏర్పాటు చేస్తారు అలాగే పోలీస్ అవుట్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తారు స్థలాన్ని అక్రమదారులు రేకులు షెడ్లు వేసి భక్తులు గ్రామస్తులు నడిచేందుకు దారి లేకుండా చేశారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా పట్టపగలే గ్రామ నడిబొడ్డున ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకోకపోవడం పట్ల జరిగిన అక్రమలపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఈ అక్రమణాలకు అడ్డుకట్ట వేయాలంటే పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులకు కోరడ మైనది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య, నరసింహులు, రేవిళ్ళ బాల మునయ్య, సయ్యద్ జాన్ బాషా పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మారెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని పార్టీలకతీతంగా 34 మంది బాధితులకు రూ. 26,41,434/-(ఇరవై ఆరు లక్షల,నాలుగు వేల, 434) రూపాయలు చెక్కులను సోమవారంపులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో వివిధ కారణాల రీత్యా అనారోగ్య పరిస్థితుల్లో వైద్యం కోసం ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు చేసిన 34 మంది బాధితులు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన బీటెక్ రవిఆయన సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి అప్లై చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 34 మంది బాధితులకు రూ. 26,04,434/ రూపాయ లు మంజూరైంది. అందుకు సంబంధించిన చెక్కులను బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి తెలుగుదేశం కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూకష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అండగా ఉంటున్నారని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షే మం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్య కు సీఎం నారా చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నవోదయ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆర్డీఓ చంద్రమోహన్

ప్రజా భూమి:బ్రహ్మంగారి మఠం






కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నికి మంజూరైన నూతన నవోదయ స్కూల్ సంబంధించిన స్థలాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆర్డీఓ చంద్రమోహన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ పాఠశాలకు కేటాయించిన సుమారు 30 ఎకరాలు పైగా ఉన్న స్థలాన్ని పరిశీలించడంతోపాటు వాటికి సంబంధించిన పత్రాలలో మ్యాపులను పరిశీలించి త్వరలోనే ఇక్కడ నవోదయ పాఠశాల భవన నిర్మాణాలను చేపట్టేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు అనంతరం మండలంలోని కోట్లపల్లె అఖిలానంద ఆశ్రమం సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలను పరిశీలించి ఇక్కడ ఈ పాఠశాలను ప్రారంభించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులతో పాటు సిబ్బంది గదులను హాస్టల్ను క్షుణ్ణంగా కలియ తిరుగుతూ పరిశీలించారు ఇటీవల కాలంలో బ్రహ్మంగారిమఠంలోని ఆక్రమణ గురైన స్మశాన స్థలాన్ని గుర్తించి అక్కడ ఉన్న స్మశాన స్థలాన్ని పరిశీలించి స్మశానానికి సంబంధించిన అన్ని వస్తువులు ఏర్పాట్లు కు కావలసిన అన్ని అంశాలను సిద్ధం చేసి తమకు పంపాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, మండల నాయకులు ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి, పోలీరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, పూజ శివ, సుధాకర్, నాగయ్య, శివ యాదవ్, సూరి, మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టాను సారంగ జరుగుతున్న భూఆక్రమణలు అరికట్టకపోతే పోరాటం తప్పదు

### సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ హేచ్చరిక




ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రధానంగా సోమిరెడ్డిపల్లి గ్రామ పాంచాయితీలో జరుగుతున్న భూఆక్రమణలు అరికట్టకపోతే పేదలతో కలసి భూపోరాటం నిర్వహించవలసి వస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ హెచ్చరించారు.సోమవారం మండల కేంద్రములోని సుందరయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...

సోమిరెడ్డిపల్లె పంచాయితీలో పేదలకు చెందాల్సిన అసైండ్ భూముల్లో ఇష్టానుసారంగా ఆక్రమణలు, అమ్మకాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.అసైండ్ మెంట్ లబ్ధిదారులు పట్టాలు పొందికూడ సంవత్సరాల తరబడి భూములు సర్వేజరగక సర్వేకోసం ఎదురుచూస్తుంటే కబ్జా దారులు మాత్రం యదేచ్ఛగా భూములు ఆక్రమించుకుని సాగుచేసుకుంటూ నకిలీ రికార్డు ద్వారా ఆన్లైన్ చేసుకుని ప్రభుత్వ సాయాన్ని కూడా పొందుతున్నారని, ఇదంతా అధికారుల అవినీతి కారణంగానే జరుగుతుందని వారు విమర్శించారు. మండలకేంద్రంలో వంకలు, దేవదాయ ఇతర భూముల్లో యాదేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్న

ఎండో మెంట్ అధికారులు మామూళ్ళ మత్తులో ఊగుతున్నారని వారు ఆరోపించారు. మండలంలో ఒక్కోభూమికి ఒక్కోరేటు ఉందని అధికారులకు మాముళు అప్పజెప్పితే నిమిషాల్లో భూమి సొంతమవుతుందని లేకుంటే సంవత్సరాల తరబడి అసైండ్ మెంట్ లబ్ధిదారుల మాదిరి కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం ఉండదని వరన్నారు వెంటనే అధికారులు మామూళ్ళ మత్తు వదిలి నెలరోజుల్లో పేదలందరికి భూములను సర్వే చేసి చూపించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని భూములు స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో పేదలతో కలసివచ్చే వారిని కలుపుకుని భూ పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు గోవింద్ స్వామీ, హరి, ప్రసాద్, రమణ, భాస్కర్, నాగ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

## అమ్మకు వందనం" మంజూరు చేయాలని డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 300 పైచిలుకు పారిశుద్ధ్య కార్మికులు "అమ్మకు వందనం" పథకం అమలుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి అర్హుడికి "అమ్మఒడి" వంటి సంక్షేమ పథకాలు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం మాత్రం మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్ కింద పనిచేస్తున్న వర్కర్లకు "అమ్మకువందనంమంజూరుకాకపోవడం బాధాకరమని వారు అన్నారు పథకానికి అర్హులైనా తమకు ప్రయోజనం అందకపోవడంతో కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వంపై న్యాయం చేయాలని, తమను కూడా పథకం లబ్ధిదారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ "అసలైనపేదలకుపథకంమంజూరవకపోవడం తగదు. మాకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాం" అని తెలిపారు.

# మార్కాపురంలో ఏసీబీ మెరుపు దాడులు

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం, ఇరిగేషన్ ర్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును రూ.30,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక కాంట్రాక్టర్ నుండి పనుల అనుమతుల కోసం డిమాండ్ చేసిన లంచాన్ని తీసుకుంటుండగా పట్టుబడిన శ్రీనివాసరావుపై అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం అతడి నివాసంలో సోదాలు నిర్వహించి మద్యం సీసాలు, అనుమానాస్పద ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో మద్యం. పార్టీలపైకూడా అనుమానాలు వ్యక్తమవుతున్నా. ప్రస్తుతం విచారణకొనసాగుతోంది. ఈ ఘటనతో ప్రభుత్వ శాఖల్లో హడావుడి నెలకొంది

# నన్ను అరెస్ట్" చెయ్యండి రిమాండుకు పంపం డి

## అమాయక కార్యకర్తలను "అరెస్ట్" చేయకండి

### మార్కాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా రాంబాబు వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఈ నెల 11వ తారీఖున ప్రకాశం జిల్లా పొదిలి లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ పర్యటన సంద ర్భంగా జరిగిన పరిణామాలను తేటతెల్లం చేస్తూ మార్కా పురం వై ఎస్ ఆర్ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు పలు విషయాలను మీడియాకు తెలియజేశారు. ఆ రోజు కేవలం కొద్ది మంది మహిళలు నిరసన పేరుతో వాటర్ బాటిల్స్, చెప్పులు మరియు రాళ్ళ దాడి చేశారని అయితే జగన్ అభిమానులు విశేషంగా ఉన్నప్పటికీ సంయమనం కోల్పో కుండా ఉండబట్టి పరిస్థితి ఒక రకంగా ఉందని అదే కార్యకర్తలకు కోపం వచ్చి ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఎన్ని కుటుంబాలు చిన్నా భిన్నమై పోయి ఉండే వోనని తలచు కుంటెనే భయంకరంగా ఉందని అన్నారు. తనకు తెలిసినంత వరకు దాదాపు 40 మంది కార్యకర్తలపై కేసు పెట్టనున్నట్టు సమాచారం అన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికార మార్పిడి సహజ మైన చర్య అని శవాలపై డబ్బులు ఏరుకునే నీచమైన రాజకీయం మంచిది కాదని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధిని కాంక్షించాలని తమ స్వార్థం కోసం స్వార్ధ రాజకీయాలు తగవని హితవు పలికారు. ఇప్పటికైన మంచి తనంతో ప్రజలకు సహాయ పడి పేరు ప్రఖ్యాతలు సంపాదిం చుకోవాలని కోరుకుంటున్నాను "సోదరా అంటూ శాసన సభ్యుడు కందుల నారాయణ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా హితవు పలికారు

# శిక్షణలో నైపుణ్యతను పెంపొందించుకోవాలి

## -ధర్మపురంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు శిక్షణలో నైపుణ్యతను పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ధర్మపురంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతోపాటు ఉచితంగా కుట్టుమిషన్లను అందజేసేందుకు చర్యలు తీసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. పట్టణ వ్యాప్తంగా 10 కి పైగా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 90 రోజుల పాటు ఇచ్చే ఉచిత శిక్షణలో 75% హాజరు ఉంటే ఉచిత కుట్టు మిషన్ ను, ధ్రువీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే చే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంతోపాటు ఉపాధి కల్పనతో కుటుంబ ఆదాయం, మహిలలో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశ్వర్థ నారాయణ, అంజి, షబ్బీర్, ఇర్షాద్ మెప్మా సిబ్బందిసీ.ఓలు, ఆర్పీలు మహిళలు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి

## -సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం తన చాంబర్లో మున్సిపల్ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య యొక్క ప్రాముఖ్యతను, దాని విలువను విద్యార్థుల జీవితాలపై దాని ప్రభావం గురించి విద్యార్థులకు వివరాత్మకంగా తెలియజేయాలన్నారు. విద్య అనేది జ్ఞానం, నైపుణ్యాలు, మంచి నడవడికలను పెంపొందించే ఒక ప్రక్రియ అని ఉపాధ్యాయులకు తెలియజేసి, విద్యార్థుల భవిష్యత్తు, సమాజానికి విద్య ఎంత అవసరమో వివరించాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రభుత్వం పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. మున్సిపాలిటీ పరంగా పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు సమైక్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం -"వెన్నుపోటు" పుస్తకాన్ని ఆవిష్కరించిన వైకాపా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగించి పాలన సాగిస్తోందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి, వైకాపా రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డిలో పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి రాష్ట్ర కమిటీ ముద్రించిన "జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం (వెన్నుపోటు)" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీపిక, చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇస్తామని చెప్పి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం పేరుతో రైతులకు ఏడాదికి రూ. 20,000 పెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి, నేడు ఎన్నో షరతులతో కూడిన విధానాన్ని అమలు చేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో అరాచక పాలన, విధ్వంస పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో సూపర్-6 హామీల వరాల జల్లు కురిపించి, ఏడాది గడిచిన ఆ ఊసే లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైసిపి శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చల్లాపల్లి బాబు మృతి తీరని లోటు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా నాయకులు చల్లాపల్లి బాబు మృతి పార్టీకి తీరని లోటని పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికావేణు రెడ్డి, వైకాపా మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డిలు పేర్కొన్నారు. చల్లపల్లి బాబు వైకాపా కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దీపిక మాట్లాడుతూ, బాబురెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎన్నో సేవలు అందించిన ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని,కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ప్రజా ప్రతినిధులు, పట్టణ మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "గాండ్ల కార్పొరేషన్" సాధనకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా

## వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ

## తమ విజ్ఞప్తికి స్పందించారన్న ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ

ప్రజాభూమి (తిరుపతి), రాయలసీమ ప్రతినిధి






ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాండ్ల తెలికుల సంక్షేమంలో భాగంగా గాండ్ల తెలికుల కోరిక మేరకు రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని తిరుపతి జిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ ఇచ్చారు. ఈనెల 15వ తేదీ ఆదివారం వెంకటగిరిలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజీటియుపిఎస్ఎస్), తిరుపతి జిల్లా ప్రథమ వార్షిక మహోత్సవం ఆ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కందాటి రామిశెట్టి అధ్యక్షతన, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు టి.చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ గాండ్ల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వాకాటి హరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గాండ్ల తెలికుల సామాజిక వర్గీయులు విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణిస్తుండడం హర్షనీయమన్నారని తెలిపారు. గాండ్ల తెలికుల సంక్షేమ అభివృద్ధికి ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏజిటియుపిఎస్ఎస్ అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర నాయకుల విజ్ఞప్తి మేరకు గాండ్ల కార్పొరేషన్ కోసం సీఎం చంద్రబాబు తో పాటు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా తిరుపతిలో ఏజిటియు పిఎస్ఎస్ రాష్ట్రస్థాయి సంఘ భవనాన్ని త్వరలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలో నిర్మించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని, అందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందివ్వాలని తాను కోరడంతో, అందుకు అవసరమైన చర్యలకు తమ ప్రభుత్వం ద్వారా సహకారం పొందేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారని వాకాటి హరికృష్ణ తెలిపారు. అలాగే, తమ సామాజిక వర్గీయులు పూర్వం నుంచి దేవాలయాల్లో దీపాలు వెలిగించేందుకు నూనెలు అందించే వారని, ఈ నేపథ్యంలో తమ కులస్తుల ఔన్నత్యాన్ని కాపాడుతూ, గౌరవానికి గుర్తింపునిస్తూ దేవాలయాలు, ముఖ్యంగా శైవాలయాల్లో నియమించే కమిటీల్లో తమ కులస్తులకు చోటు కల్పించి చైర్మన్లు గానూ, కమిటీ సభ్యులు గానూ నియమించాలని కోరుతున్నామ న్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏజిటియుపిఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సంఘ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లాల నాయకత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇక, వెంకటగిరి సమావేశంలో తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 250 మంది గాండ్ల కుల బంధువులు హాజరై జయప్రదం చేశారని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గాండ్ల సామాజిక వర్గానికి చెందిన 13 మంది ఇంటర్మీడియట్ ఫైనల్ ఇయర్, 15 మంది 10వ తరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులకు రూ.2000 చొప్పున నగదు బహుమతి, ఆత్మీయ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించామన్నారు. ఈ సభను జయప్రదం చేసినందుకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు, కార్యవర్గ సభ్యులకు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు అన్నారు.

# శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య సమావేశం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని బీసీ భవన్ లో ఈరోజు నిర్వహించన.ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల యాదవ సోదరులు భక్తుల యొక్క సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉందని తమ వంతు వాటాగా ఒక కోటి రూపాయలు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి జమ చేస్తే మరో రెండు కోట్ల రూపా యలు ఆ శాఖ వారు కేటాయిస్తారని తాను సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపారని తెలిపారు.ప్రత్యేకంగా యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల యాదవ భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలు కాటంరాజు గంగాభవాని దేవతల భక్తుల పూర్తి స్థాయి సహాయ సహకారాలతో నభూతో న భవిష్యతి అన్న రీతిలో ఆలయ నిర్మాణాన్ని చేపట్టేందుకు అనుభవజ్ఞులైనటువంటి సిద్ధాంతుల యొక్క సలహాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు.లిఅన్ని ప్రాంతాల వారి యొక్క ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ కాటంరాజు ఆలయ కమిటీలో వివిధ హోదాల్లో స్వచ్ఛందంగా సేవలు అందించే వారిని గుర్తించి పదవుల పంపిణీ చేస్తామని తెలియజేశారు.లిఆలయ కమిటీ ముఖ్య బాధ్యులుయాదవ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి కాటంరాజు స్వామి భక్తులనే కాక ఇటీవల కాలంలో కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి విచ్చేయుచున్నటువంటి భక్తుల యొక్క సహకారాన్ని కూడా పొందాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ఆలయం వద్ద ఇప్పటికే 25 లక్షలు రూపాయలతో నిర్మించినటువంటి భోజనశాల చూసినటువంటి యాత్రికులు అక్కడ ఉన్నటువంటి వసతులకు మెచ్చి తాము కూడా ఇటువంటి భోజనశాల నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని ప్రకటించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని తెలిపారు.శ్రీ కాటమరాజు ఆలయ పరిసరాల్లో ఉన్నటువంటి శివ ఆలయానికి తాను ఇచ్చినటువంటి వెండి నాగాభరణాన్ని కమిటీ అధ్యక్షులు గుమ్మా.గంగరాజుకుఅందజేస్తున్నానని దానితో పాటే స్వామివారికి చెందిన కొన్ని వెండి వస్తువులను కూడా చైర్మన్ కు అందజేసి త్వరలో నూతన కమిటీ అకౌంట్ ని ఓపెన్ చేసి సదరు బ్యాంకులో లాకర్ ను కూడా తీసుకుని స్వామి వారికి ఉన్నటువంటి వివిధ వెండి వస్తువులను అందులో ఉంచాలని సలహా ఇవ్వడమైనది లిఅదే తరహాలో మార్కాపురం డివిజన్లో ఉన్నటువంటి పలువురు పెద్దల వద్ద స్వామివారికి చెందినటువంటి ఎలాంటి వెండి వస్తువులు బంగారు వస్తువులు ఉన్న నగదు ఉన్న ఆలయ కమిటీ వారికి అందజేసి తగు రసీదు పొందవలసినదిగా మరియు అట్లు చేర్చినటువంటి వస్తువులను బ్యాంకు లాకర్ లో ఉంచవలసినదిగా కమిటీలో తీర్మానం చేసి ఉన్నందున వస్తువులు తమ దగ్గర ఉన్న వారు అన్యథాభావించక అప్పగించవలసిందిగా మనవి చేయుచున్నాము..ఈరోజు జరిగినటువంటి ఈ సమావేశంలో తమకు సేవ చేసే అవకాశం ఉంటే తగిన పదవులు ఇవ్వమని అడిగి ముందుకు వచ్చిన వారికి చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ నియామకపత్రాలను అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్ మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులుగా పాముల పోలురాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, ఈర్ల ఎర్రయ్య యాదవ్, పాముల పోలురాజు యాదవ్ (ఆర్మీ), నియమించడం జరిగింది. మరియు కార్యనిర్వాహక కార్యదర్శులుగా గుమ్మ బాలనాగయ్య యాదవ్ లాయర్, నక్కా శ్రీను యాదవ్, లను నియమించగా కార్యదర్శులుగా కాయ కాకుల శ్రీనివాసులు యాదవ్, భక్తుల కృష్ణమూర్తి యాదవ్, ఓ లక్ష్మీనారాయణ యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్, అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్, ఈర్ల రాజశేఖర్ యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవులను నియమించడం అయినదిలిఅదేవిధంగా కమిటీ కార్యవర్గ సభ్యులుగా చేతుల శ్రీనివాస్ యాదవ్ (ఆర్టీసీ), ముంగమూరి వెంకట్ నారాయణ యాదవ్, పోలయ్య యాదవ్, గొర్ల పెద్దరామయ్య యాదవ్, బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్, గుమ్మ అంకయ్య యాదవ్, తోకల ఎల్లయ్య యాదవ్ లను నియమించడం అయినది అదేవిధంగా ఆలయ కమిటీ గౌరవ సలహాదారులుగా మూఢమంచు కొండ గురువయ్య యాదవ్, రాజగుర్ల పిచ్చయ్య యాదవ్, కాకర్ల శ్రీనివాసులు యాదవ్, గుమ్మ ఎల్లేష్ యాదవ్, బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, కేతన్ శ్రీనివాసులు యాదవ్, నాలి కొండయ్య యాదవ్, అడక రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్ లను ఏర్పాటు చేయడమైనది.



# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వైకాపా కౌన్సిలర్లు, నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. మల్లికార్జున ను వైకాపా కౌన్సిలర్లు సోమవారం ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్లతోపాటు ఆ పార్టీ నాయకులు కమిషనర్ ను కలిసి బొకేలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా అన్ని వార్డులకు అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత కల్పించాలని వైకాపా కౌన్సిలర్లు కమిషనర్ ను కోరారు. హిందూపురం పట్టణ అభివృద్ధికి తాము అన్ని విధాలా సహకరిస్తామని, తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో కూడా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677